మన సమగ్ర

# ప్రజావాణి

తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY



Wanted Reporters

తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా

విలేఖరులు కావలెను

( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )

Ph:9440032006



| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 12.04.2026 | సంపుటి : 01 | సంచిక : 96 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 12.04.2026 | Volume : 01 | Issue : 96 | Pages : 12 | Cost : 2/- |


## దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

- నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం
- 2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు
- 42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్
- బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం
- రవీంద్రభారతిలో పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి



**హైదాబాద్,ఏప్రిల్ 11** దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం చూపుతున్న వివక్షను ప్రతి ఒక్కరూ గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మన దగ్గర పన్నులు వసూలు చేస్తూ ఉత్తరాదికి నిధులు ధారపోస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు డిలిమిటేషన్ పేరుతో ఉత్తరాదిలో ఎంపీ స్థానాలను పెంచి దక్షిణాది ప్రాధాన్యతను తగ్గించే కుట్ర జరుగుతోందన్నారు. దక్షిణాది గొంతు నొక్కాలని చూస్తున్న ఈ రాజకీయ కుట్రలను బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు ఏకమై తిప్పికొట్టాలన్నారు. సామాజిక మార్పు కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న భట్టి విక్రమార్క.. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచామన్నారు . బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించాలనే పట్టుదలతో ఢిల్లీ వేదికగా ధర్నా కూడా చేశామని చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం మన చట్టాన్ని మిగతా2లో...

## బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

### అందుకు బిజెపిపై దాడులకు తెగిస్తున్నారు

### బెంగాల్ ప్రచార సభలో ప్రధాని మోడీ



**కోల్‌కతా,ఏప్రిల్ 11 :** పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహి రంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదర ణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని మిగతా2లో...

## పార్లమెంట్ ప్రాంగణంలో రాహుల్‌తో మోడీ సంభాషణ



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 11 :** మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి సందర్భంగా పార్లమెంటు ప్రాంగణంలో శనివారంనాడు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రేరణా స్థల్ వద్ద నివాళు లు అర్పించేందుకు వచ్చిన ప్రధానమంత్రి మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కొద్దిసేపు సంభాషించు కున్నారు. తొలుత ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని అక్కడే ఉన్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో బీజేపీ నేత జేపీనడ్డా, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులను పలకరిస్తూ ముందుకు వెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్న తరుణంలో ప్రధాని, ప్రతిపక్ష నేత పరస్పరం సంభాషించుకోవడం అందర్నీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన మిగతా2లో...



## చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

### - మరోమారు హెచ్చరించిన ట్రంప్

**న్యూయార్క్,ఏప్రిల్ 11** ఇరాన్, అమెరికా దేశాల మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్న వేళ శనివారం పాకిస్థాన్‌లో రెండు దేశాల మధ్య చర్చలకు దిగారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జేరెడ్ కుష్నర్‌లు ఇప్పటికే పాకిస్థాన్ చేరుకున్నారు. మిగతా2లో...

## పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

- సిద్ధిపేట యార్డులో రైతుల ఆందోళన
- సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు


2లో

## బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

### కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



**ములుగు,ఏప్రిల్ 11 :** కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తప్పుచేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లూ తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ముక్కలైందని.. ఆస్తుల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు. శనివారం ములుగు జిల్లాలో మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే మిగతా2లో...

## పారదర్శకంగానే మేడారం గద్దెల నిర్మాణం

● అవినీతిపై ఆధారాలు ఉంటే చూపాలి ● సెల్‌ఫోన్ కొనుగోళ్లపైనా కువిమర్శలు తగవు ● మంత్రి సీతక్క మరోమారు గట్టిగా జవాబు



**ములుగు,ఏప్రిల్ 11 :** మేడారం సమ్మక్క-సారక్క అమ్మవార్ల గద్దెల పునర్నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్దదెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నా రని.. ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని సూచించారు. శనివారం ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. మహేశ్ గౌడ్‌కు గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టమ్మ దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా ములుగు పట్టణ కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు బయలు దేరారు. నాపై తప్పుడు ప్రచారం చేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మిగతా2లో...

## పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తం

అక్షరాస్యతలో వెనకబడుతున్న తెలంగాణ - కేంద్రమంత్రి బండి సంజయ్ 2లో



## హోర్ముజ్ దాటిన మరో భారతీయ నౌక

### కాల్‌ఉప విరమణ తరవాత ఇదే తొలి ప్రయాణం

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 11** యూఎస్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరాక తొలిసారిగా ఒక భారత రిజిస్టర్డ్ నౌక హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. ఎల్‌పీజీతో బయలుదేరిన జగ్ విక్రమ్ నౌక శుక్రవారం రాత్రి జలసంధిని దాటినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంతో, మార్చి నుంచి ఇప్పటివరకూ హోర్ముజ్‌ను దాటిన భారత సరకు రవాణా నౌకల సంఖ్య 9కి చేరింది. అంతేకాకుండా, ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ జలాల్లో మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు ఉన్నాయి. ఇవి కూడా త్వరలో హోర్ముజ్‌ను దాటనున్నట్టు తెలుస్తోంది. శనివారం మధ్యహ్నానికి జగ్ విక్రమ్ నౌక హోర్ముజ్‌కు మిగతా2లో...

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా... అవి కేసీఆర్ ఎన్నికలే

● కెసిఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు ● అనేక హామీలతో డబ్బా కొట్టిన రేవంత్ ● నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం

● ఇబ్రహింపట్నం కార్యకార్యర్తల భేటీలో కెటిఆర్



**హైదరాబాద్,ఏప్రిల్ 11 :** ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మిగతా2లో...

### నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

● అధికారికంగా ప్రకటించిన బోర్డు

2లో

### 20న మోతిలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా... అవి కేసీఆర్ ఎన్నికలే

(మొదటి పేజీ తరువాయి)

నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుం టున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మిదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు. మీ ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు.. కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగొట్టు కున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మీకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలని పట్టుబట్టామని అన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా రైతులకు మొక్కాలే.. తడ్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడేం జరుగుతున్నదో చూస్తున్నామని అన్నారు.

# పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

**విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తం**

**అక్షరాస్యతలో వెనకబడుతున్న తెలంగాణ**

**కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటన**



**హైదరాబాద్,ఏప్రిల్ 11 :** ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతి రావు పూలే అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అభిమానించే జ్యోతిరావు పూలే కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని కీర్తించారు. ఆ రోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతో పాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని ప్రశంసించారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం జ్యోతిరావు పూలే ఆశయాలకు, స్ఫూర్తికి భిన్నంగా పాలన కొనసాగి స్తోందని బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ పనితీరు దారుణంగా ఉందని తెలిపారు. అక్షరాస్యతలో జాతీయ సగటు కంటే తెలంగాణ పూర్తిగా వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని చెప్పుకొచ్చారు. ఆరోగ్య శ్రీ బకాయిలు ఏళ్ల తరబడి చెల్లించక పోవడంతో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్య శ్రీ కార్డుపై చికిత్స చేయించుకోలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఎడాపెడా అమ్ముతూ భవిష్యత్తు తరాలకు గజం జాగా కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇకనైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూలే ఆశయాలను మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని బండి సంజయ్ కోరారు. పూలే దీనబంధు అనే పత్రికను స్థాపించి బీదల, కార్మికుల సమస్యలను సమాజానికి తెలిసేలా చేశారని బండి సంజయ్ కుమార్ ప్రస్తావించారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి, పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు పూలే అని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పూలేను గురువుగా ప్రకటించుకు న్నారంటే ఆయన గొప్పదనం ఏంటో అర్థమవుతుందని అన్నారు. సతీమణి సావిత్రీబాయి పూలేతో కలిసి విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి ఏకంగా 52 పాఠశాలలను ప్రారంభించి వేలాది మంది పేదలకు అక్షర జా&ఝనాన్ని అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్వాతంత్యం రాని రోజుల్లోనే నిర్బంధాలను, అణిచివేతలను తట్టుకుంటూ అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు జ్యోతి రావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కీర్తించారు.

# పంట కొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

**సిద్దిపేట,ఏప్రిల్ 11 :** పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పూలే జయంతీ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందని అయ్యారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.


# పారదర్శకంగానే మేడారం గద్దెల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. రూ.11,650లకు ఫోన్లు కొంటే.. రూ.14000వేలని ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహించారు. ఇష్టానుసారంగా ఆరోపణలు చేసే ప్రతిపక్షాలకు మంత్రి సీతక్క వార్నింగ్ ఇచ్చారు. ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోం.. చట్టపరమైన చర్యలు తప్పవు. దమ్ముంటే మీ ఆరోపణలు నిరూపిం చండంటూ సవాల్ విసిరారు. ములుగులో పోషణ పక్వాడ సందడి కార్యక్రమాన్ని ప్రారంభించారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీల పరిస్థితి అత్యంత దయనీయమన్నారు సీతక్క. కరెంటు లేదు, తాగునీరు లేదు, కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,500 అంగన్‌వాడీలకు భవనాలే లేకపోయినా నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మార్పు మొదలైందదన్నారు. ఇప్పటికే రెండు వేల కొత్త అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని చెప్పారు. కేవలం పౌష్టికాహారం అందించడమే కాదు.. అంగన్‌వాడీలను సకల సౌకర్యాలతో 'ప్రీ–ప్రైమరీ స్కూల్స్'గా తీర్చిదిద్దుతుంటే.. అది ఓర్వలేక కొన్ని పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు సీతక్క. ఇక సెల్ ఫోన్ల కొనుగోలుపై క్లారిటీ ఇస్తూ.. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగానే ఐదుగురు నిపుణులైన అధికారుల కమిటీ పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా టెండర్లు నిర్వహించామని స్పష్టం చేశారు. విమర్శలు పక్కన పెట్టి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని సీతక్క చెప్పారు.

# నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

**● అధికారికంగా ప్రకటించిన బోర్డు**




**హైదరాబాద్,ఏప్రిల్ 11 :** తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఆదివారం విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వెబ్‌సైట్‌లలో విద్యార్థులు తమ రోల్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా ఒక్క క్లిక్‌తోనే రిజల్ట్స్‌ని పొందొచ్చు. మరోవైపు, ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్స్‌ని నేరుగా తమ వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ఫలితాల కోసం మీ సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. వాట్సప్‌లోనే పొందేలా ఏర్పాటు చేసింది. స్మార్ట్ ఫోన్‌లలో 80969 58096 నంబర్‌ను సేవ్ చేసుకొని 'హాయ్ అని టైప్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

# బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పూర్బ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు అమలు అవుతున్న పథకాలను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అని అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# పార్లమెంట్ ప్రాంగణంలో రాహుల్‌తో మోడీ సంభాషణ

(మొదటి పేజీ తరువాయి)

వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇటీవల కాలంలో పలు పబ్లిక్ స్పీచ్‌లు, రాజకీయ ర్యాలీల్లో మోదీ, రాహుల్ మధ్య విమర్శలు చోటుచేసుకున్నాయి. మోదీ రాజీపడే నేత అని, మన విదేశాంగ విధానం మోదీ పర్సనల్ పాలసీగా మారిందని, ఆయన ఏమి చేయాలో ఏమి చేయకూడదో ట్రంప్ నిర్దేశిస్తురటారని రాహుల్ విమర్శలు గుప్పించారు. రాహుల్ విమర్శలను మోదీ తిప్పికొట్టుతూ, ఆయనొక స్వయం ప్రకటిత రాజకుమారుడని చురకలు వేశారు. తాజాగా వీరిద్దరు ముచ్చటించుకోవడం ఆసక్తికర పరిణామంగా చ ఎప్పుకోవాలి.

# చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ ప్రతినిధులు కూడా ఇస్లామాబాద్ వచ్చేశారు. ఈ చర్చలు ఎలాంటి ఫలితాలను ఇస్తాయన్న దానిపై యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇరాన్‌తో అమెరికా చర్చలు జరపనున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు ఇరాన్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ జలమార్గాలను బ్లాక్ చేయడం తప్ప.. ఇరాన్ దగ్గర మరో అస్త్రం లేదని అన్నారు. హోర్ముజ్ జలసంధిని తెరవాలన్నది తమ డిమాండ్ అని తేల్చి చెప్పారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు చేస్తామని అన్నారు. అత్యుత్తమ ఆయుధాలతో సైన్యం ఇరాన్‌పై దాడి చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఇరాన్ బలగాలు సైనికంగా ఓడిపోయాయని అన్నారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ర్చల ఫలితంతో సంబంధం లేకుండా.. హోర్ముజ్ జలసంధి దానంతట అదే తెరుచుకుంటుందని, త్వరలోనే హోర్ముజ్ జలసంధి తెరుచుకునేలా చేస్తామని అన్నారు. కాగా, ఇరాన్‌తో చర్చల నేపథ్యంలో ట్రంప్ తన సొంత సోషల్ మీడియాప్లాట్ ఫామ్ ది ట్రూత్‌లో ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వరుస పోస్టులు పెడుతున్నారు. శుక్రవారం పెట్టిన ఓ పోస్టులో.. 'ఇరాన్ యుద్ధం చేసే దానికంటే.. ఫేక్ న్యూస్ మీడియాను, పబ్లిక్ రిలేషన్స్‌ను హ్యాండిల్ చేయటంలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# హోర్ముజ్ దాటిన మరో భారతీయ నౌక

(మొదటి పేజీ తరువాయి)

తూర్పున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో ప్రయాణిస్తోంది. ఈ నౌకలో సుమారు 20 వేల టన్నుల ఎల్‌పీజీ ఉన్నట్టు సమాచారం. మధ్యస్థాయి సరకు రవాణా సామర్థ్యం కలిగిన ఈ నౌక ముంబైలోని గ్రేట్ ఈస్టర్న్ కంపెనీకి చెందినది. మరికొన్ని రోజుల్లో ఈ నౌక భారత్‌కు చేరుకుంటుంది. గల్ఫ్‌లో ఉద్రిక్తతలు మొదలైన నాటి నుంచీ అనేక నౌకలు హోర్ముజ్‌కు పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో నిలిచిపోయాయి. జగ్ విక్రమ్‌తో పోలిస్తే రెండింతల సామర్థ్యం ఉన్న గ్యాస్ క్యారియర్లు కూడా వీటిల్లో ఉన్నాయి. ఇక ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్‌లోని భారత నౌకల్లో ఒక ఎల్‌పీజీ ట్యాంకర్, నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒక ఎల్ఎన్‌జీ క్యారియర్, ఒక కెమికల్ ఉత్పత్తుల ట్యాంకర్, మూడు కంటెయినర్ ట్యాంకర్లు, రెండు బల్క్ క్యారియర్లు ఉన్నాయి. వీటితో పాటు కొన్ని ట్యాంకర్లకు మరమ్మతులు జరుగుతున్నట్టు సమాచారం.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ఆమోదించకుండా కాలయాపన చేస్తోందన్నారు. తెలంగాణ గడ్డపై సామాజిక న్యాయమే లక్ష్యంగా.. ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సీఎం రేవంత్ నాయకత్వంలో, సామాజిక స్పృహతో కూడిన పాలనను అందిస్తున్నామని అన్నారు భట్టి విక్రమార్క. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఊపిరిగా తీసుకుని కుల వివక్ష లేని సమాజం కోసం మేము అడుగులు వేస్తున్నామన్నారు భట్టి. ఆనాడు పూలే లాంటి మహనీయులే వివక్షకు గురైనా భవిష్యత్ తరాల కోసం వారు వేసిన పునాదులే మార్గదర్శకాలన్నారు భట్టి.

# బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్ఎస్‌లోకి వెళ్లిన వారి గతి ఏమయ్యిందో చూశామని అన్నారు. బిఆర్ఎస్‌లో కుటుంబానికే ప్రాధాన్యమని అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. ఉన్నఫలంగా ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 100స్థానాల్లో గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. దశా, దిశా లేకుండా పదేళ్లు కేసీఆర్ పరిపాలన చేశారని, రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులతో జేబులు నింపుకోవడంతోనే కాళేశ్వరం కూలిపోయిందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

# 20న మోతిలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ



**హైదరాబాద్,ఏప్రిల్ 11** జగిత్యాల జిల్లా మోతెలో ఈ నెల 20వ తేదీన కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా సభాస్థలని పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, తుల ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. ఈ నెల 20న మోతెలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉండబోతుందని తెలిపారు. లక్షకు పైగా జనాభాకు అనుగుణంగా సభాస్థలిని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

# మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను, ఆలోచనలను ఆచరించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 11:**సామాజిక అసమానతనలు తొలగించడమే పూలే ఆశయం మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను, ఆలోచనలను మనమందరం ఆచరించాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మన దేశం అభివృద్ధి చెందాలంటే మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను ,ఆలోచనలు మనమందరం ఆచరిస్తూ అమలు చేస్తూ దేశ అభివృద్ధిని సాధించవచ్చు అని, సమాజంలోని అసమాన తలను తొలగించవచ్చని కలెక్టర్ అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. అంతకంటే ముందు పెద్దపల్లి లోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని లు కూచిపూడి నృత్యం ప్రదర్శన చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జే.రంగా రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ప్రకాశ్, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



**ప్రజావాణి శాయంపేట :**సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు మహాత్మ జ్యోతిబాపూలే అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు పూలే జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల నాయకులతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే ఈ దేశంలోనే గొప్ప సామాజిక సంఘసంస్కర్త అని ఆయన ముఖ్యంగా వెనుకబడిన వర్గాలు మహిళల విద్య కోసం ఎంతో కృషి చేశారన్నారు సమానత్వం విద్యా న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటి సమాజానికి ఆదర్శప్రాయంగా నిలుస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చింతల రవిపాల్ బాసనిరవి మారపల్లి వరదరాజు మార్కండేయ మామిడి సుదర్శన్ గాదె చిరంజీవి కోల శీను వీరన్న పాపారావు రాజయ్య కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు

# మాకెప్పుడు పదవులు...?

- నామినేటెడ్ పోస్టుల కోసం నాయకుల ఎదురుచూపు..?




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11:**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్ళు కావస్తుంది , మంచి ముహూర్తాలు , పండుగలు , గడువులు , అన్ని దాటిపోయాయి కానీ నామినేటెడ్ పోస్టుల భర్తీపై మాత్రం ప్రభుత్వం ముందడుగు వేయటం లేదు , త్వరలో పదవులు అంటూ.. పీసీసీ చీఫ్ స్టేట్మెంట్ రిపీట్స్ చేసిన ఆలస్యం ఎందుకు అవుతుంది , అదిగో ఇదిగో అంటున్నారు. అంతలోనే వాయిదా వేస్తున్నారు. ఎందుకు పోస్ట్‌పోన్ చేస్తున్నారో...అసలు పదవులు వస్తాయో..లేదో కూడా అర్థంకాని పరిస్థితి తెలంగాణలో..ఇంతకీ పదవుల పంపకాలు ఎక్కడ ఆగుతున్నాయి..ఎందుకు ఆపుతున్నారు..? నామినేటెడ్ పదవులు ఆశించిన చాలా మంది నేతలు ఇప్పుడు నిర్వేదంలో ఉన్నారు. అదిగో ఇదిగో అని చెప్పడమే తప్పితే పదవులు వచ్చేది లేదు పోయేది లేదు అంటూ చెప్పుకుంటున్నారు. పార్టీ నాయకత్వం వారం పది రోజుల్లో అంటూ రెండేళ్ల వాయిదా వేసుకుంటూ వచ్చారు. ఇప్పటికీ పార్టీ నేతలు చెబుతున్న గడువు వారం..పది రోజులు. జాబితా అంతా సిద్ధం చేసినా ఎందుకు ఆగుతోందో...ఎక్కడ ఆగుతోందో అంతుచిక్కని ప్రశ్నగా మారుతోంది. పార్టీ సమావేశాల్లోనే బహిరంగంగా సీఎం రేవంత్ రెడ్డి.. నామినేటెడ్ పదవులు భర్తీ చేద్దాం...పార్టీ నుంచి జాబితా పంపించండి అంటూ స్టేట్మెంట్ చేశారు. ఆ తర్వాత పార్టీ నాయకత్వం ఇన్చార్జిలను నియమించి జిల్లాల వారీ గా జాబితాలను కూడా సిద్ధం చేసింది. కానీ ఇప్పటికీ నామినేటెడ్ పోస్టుల భర్తీ పెండింగ్లోనే కొనసాగుతోంది. ఎందుకు..? ఏమిటి..? అనేది ఎవరికీ బోధపడ్డం లేదు. ఇటీవల పార్టీ కుల సంఘా లకు సంబంధించిన కార్పొరేషన్లను భర్తీ చేస్తామని చెప్పుకుంటూ వచ్చింది. 16 నుంచి 17 పోస్టులను భర్తీ చేస్తామంటూ స్పష్టం చేశారు. చెప్పి నెల గడిచినా అడుగు ముందుకు పడలేదు. ఇప్పుడు కొత్త గడువు..వారం పది రోజులకు వచ్చింది. పదవులు ఇచ్చే ఆలోచన లేదా..? భర్తీ చేస్తే నాయకులకు నష్టమేంటని నేతలు విసుక్కునేదాకా సాగదీత వ్యవహారం వెళ్తోంది. నామినేటెడ్ పోస్టులు అనేక దశల్లో ఫిల్టర్ అవుతూ కొలిక్కి వస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ , ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్..మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించిన తర్వాత పేర్లు ఫైనల్ అవుతున్నాయని తెలుస్తోంది. రెండు , మూడు పర్యాయాలు వీళ్లంతా సమావేశం కూడా అయ్యారు. అయితే ఈ కమిటీలో సమన్వయం లేకపోవడం వల్లనే వాయిదా పడు తుందన్న చర్చ కూడా నడుస్తోంది. నిజంగానే నాయకుల మధ్య సమన్వయం ఉంటే ఇన్నాళ్లు ఇది వాయిదా పడుతూ వచ్చేది కాదు అనేది ఓపెన్ టాక్. ఇప్పటి వరకు 37 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించారు. ఆ కార్పొరేషన్లలో డైరెక్టర్లను భర్తీ చేసినా చాలామంది నాయకులు సంతోష పడేవారు. వాటిని కూడా భర్తీ చేయడం లేదు..ఒకట్రెండు నెలల్లో ఆ కార్పొరేషన్ చైర్మన్ల పదవి కూడా ముగుస్తుంది. క్షేత్ర స్థాయిలో క్యాడర్ కూడా కొంత అసంతృప్తితో కన పడుతోంది. పనులు అవ్వడం లేదన్న ఆగ్రహంతో వుంది. మరోవైపు నాయకులకేమో పదవులు రాక బీపీ రైజ్ అవుతోంది. ఎదురు చూసి.. ఎదురుచూసి...విసుగు చెందిన తర్వాత పదవి వచ్చినా...సదరు నాయకుల్లో ఆ జోష్ సగం సచ్చిపోయి ఉంటుంది. ఇప్పటికైనా నామినేటెడ్ పోస్టుల భర్తీ గందరగోళానికి పార్టీ నాయకత్వం ఎప్పుడు ఫుల్‌స్టాప్ పెడుతుందో చూడాలి మరి..!

# ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా వాటర్ పైపు లైన్ వెయ్యండి

- కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ చీర్ల ఆంజనేయులు మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ







**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** వనపర్తి 9వ వార్డ్ మర్రికుంట వనపర్తి పెబ్బేరు మెయిన్ రోడ్డు ఇరువైపులా ప్రజల అవసరాల నిమిత్తం వనపర్తి పట్టణ ప్రజలకు నీటి సమస్య లేకుండా అమృత్ స్కీం కింద నూతనంగా వాటర్ పైప్లైన్ పనులు వేగవంతం చేశారు ఈ సందర్భంగా మెయిన్ రోడ్డుకు అనుకొని ఉన్న ఇండ్ల ముందర మొర్రి కాలువ ను ధ్వంసం చేసి దాని కింద వాటర్ పైప్లైన్ తీసుకెళ్లడంతో అక్కడున్న ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతూ వార్డ్ కౌన్సిలర్ విభూది మహేశ్వరి దృష్టికి తీసుకెళ్లడంతో కౌన్సిలర్ ఆదేశాల మేరకు మర్రి కుంట 9వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చీర్ల ఆంజనేయులు మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ స్వయంగా వెళ్లి సమస్యను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా సమస్య పరిష్కరించారు

# ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు..

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 11:**ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించేందుకు తెలంగాణ పోలీసులు'ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు' విధానాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విధానం ద్వారా బాధితులు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా,ఫోన్ ద్వారా సమాచారం అందించిన వెంటనే పోలీసులు బాధితుల నివాసానికి లేదా వారికి అనుకూల మైన ప్రదేశానికి వెళ్లి ఫిర్యాదును స్వీకరిస్తారు. ఫిర్యాదు రాయ లేని పరిస్థితుల్లో పోలీసులే బాధితుడి వాంగ్మూలాన్ని వారి భాషలో నమోదు చేసి,చదివి వినిపించి సంతకం తీసుకొని అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ప్రతిని అందజేస్తారు. ప్రత్యేకంగా మహిళలు,పిల్లలు మరియు బలహీన వర్గాల వారికి ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. లైంగిక నేరాలు, హత్యాయత్నం,గాయపరిచే ఘటనలు, దొంగతనం, దోపిడీ,చోరీ వంటి ఆస్తి సంబంధిత నేరాలు,పోక్సో కేసులు,ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు,బాల్య వివాహ నిరోధక చట్టాలకు సంబంధించిన కేసుల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. మహిళలు,పిల్లల కేసుల్లో మహిళా పోలీసు అధికారిని తప్పనిసరిగా పంపిస్తారు. అవసరమైతే ప్రత్యేక అధికారి ,ఉపాధ్యాయుల సమక్షంలో వాంగ్మూలం నమోదుచేస్తారు. పోలీసులు సంఘటన స్థలాన్ని రక్షించి, సాక్ష్యాలను సేకరించే చర్యలు వెంటనే ప్రారంభిస్తారు. ఈ విధానం వల్ల ఫిర్యాదు నమోదు ప్రక్రియ వేగవంతమవుతుంది,ఆలస్యం తగ్గుతుంది,అలాగే బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లే ఇబ్బంది తగ్గుతుంది. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని నేరాలను నిర్భయంగా ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ కోరారు. జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తున్నారని ఎస్పీ ఇట్టి సందర్భంగా తెలిపారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

- ఘనంగా నివాళులు భక్త రామదాసు నేలకొండపల్లి ప్రెస్ క్లబ్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**మహాత్మ జ్యోతిబాపూలే 200 వ జయంతిని పురుష్కరించుకొని మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు మొదటగా ఎల్లుట్ల సైదులు జ్యోతిబాయ్ పూలే చిత్రపటానికి మాల ధారణ చేశారు , తదుపరి తను మాట్లాడుతూ నైతిక ధైర్యం నిరంతర సత్య అన్వేషణ సామాజిక శ్రేయస్ పట్ల అచంచలమైన అంకితభావం గల బోసిన ఉదాత జీవితం తను జ్యోతిబాపూలేది ఎన్నో ఉద్యమాలకు సారధిగా సారథ్యం వహించి,తను, చిరస్మరణీయులయ్యారని ఆయన రేకెత్తించిన సరికొత్త ఆశలు దేశ జనాల్లో నింపిన ఆత్మవిశ్వాసం అని నాగరికత పరిణామ క్రమంలో ఆయన చేసిన ఆసమానమైన సేవలు నేటికి లక్షలాది మందికి స్ఫూర్తిగా అందిస్తున్నాయని సైదులు అన్నారు తదుపరి

పంబ సూర్య మాట్లాడుతూ

మహాత్మా జ్యోతిబాపూలే జ్ఞానం కొందరి గుత్తాధిపత్యం కాదని ఆ శక్తి అందరికీ అందాలని స్పష్టంగా గుర్తించారని అనేకులు అక్షరం జ్ఞానం అందని ద్రాక్షగా ఉన్న ఆ కాలంలోనే బాలికల కోసం విద్యా అవకాశాలు లేని వర్గాల కోసం పాఠశాలను తెరిచి విద్యా విప్లవానికి నాంది

పలికిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు,

సీనియర్ జర్నలిస్ట్ తూటిపల్లి వీరభద్రం ప్రెస్ క్లబ్ కోశాధికారి మాట్లాడుతూ..నేడు జరిగే ఆయన దిశాబ్ది జయంతి ఉత్సవాలు ప్రారంభ వేళ ఆయన ఆశయాలకు పునరంకితం కావటమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులని తెలిపారు ఇప్పటికీ వారి జన్మించి రెండు వందల ఏళ్ళు గడుస్తున్నా మహాత్మ జ్యోతిరావు పూలే గతకాలపు శక్తి గానే కాకుండా నవభారత భవితకు మార్గదర్శక నిలిచారు అన్ని అయన తెలిపారు,

ఈ కార్యక్రమంలో అర్పించిన వారిలో సీనియర్ జర్నలిస్ట్ ఎల్లుట్ల సైదులు, డా" పంబసూర్య , నంద్యాల శివాజీ రామచంద్ర ప్రసాద్ పి,రవి తదితరులు జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉజ్వల భవిత

- ప్రధానోపాధ్యాయులు ఎల్ సత్యప్రసాద్
- ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా...









**మేడిపల్లి ఏప్రిల్ 11( మన ప్రజావాణి)** బడీడు చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ప్రధానోపాధ్యాయులు ఎల్ సత్యప్రసాద్ అన్నారు. శనివారం 2026-27 విద్యా సంవత్సరానికి ప్రత్యేక నమోదు డ్రైవ్ లో భాగంగా మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో మేడిపల్లిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ అన్ని వసతులు కలిగిన ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని కరపత్రాలు పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిపారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఉన్నాయని, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉచిత పాఠ్య,నోటు పుస్తకాలు,రెండు జతల బట్టలు ఇవ్వడంతో పాటు అల్పాహారం,రాగిజావ, సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్నభోజనం ఉంటుందన్నారు. దీనితో పాటు స్కాలర్‌షిప్ అవకాశం కూడా ఉంటుందని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వానికి పూలే ఆశయాలే దిక్సూచి

- మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా
- బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 11:**మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష పేర్కొన్నారు. శనివారం పెద్దపల్లి పట్టణ కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పూలే విగ్రహానికి దాసరి ఉష పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారతదేశంలో బహుజన వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి జ్యోతిరావు పూలే చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. ఆయన ప్రారంభించిన విద్యా ఉద్యమం వల్లనే నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. తన భర్త ఆశయాల సాధన కోసం సావిత్రిబాయి పూలే ఎన్నో అవమానాలను భరించి, దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచి విద్యా విప్లవానికి నాంది పలికారని గుర్తుచేశారు. నేటి సమాజంలో పెట్టుబడిదారీ విధానం, పితృస్వామ్య ధోరణులు, కుల-జాతి వివక్షలు ఉన్నంతవరకు నిజమైన ప్రజాస్వామ్యం సాధ్యం కాదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కుల, మత, రాజకీయ భేదాలను పక్కన పెట్టి అందరూ ఐక్యంగా ఉండి సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పూలే దంపతుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమానత్వం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్, జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్, జిల్లా కన్వీనర్లు, బీసీ జేఏసీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# రాజిరెడ్డి నూతన గృహప్రవేశానికి హాజరైన మాసుల శ్రీనివాస్...



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం ఏప్రిల్ 11:**చేగుంట మండలంలోని బి.కొండాపూర్ గ్రామంలో నూతన గృహప్రవేశానికి చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు,బి.కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి (రాజిరెడ్డి) ప్రవీణ నూతన గృహప్రవేశానికి హాజరై శాలువాతో సన్మానించి,శ్రీ వెంకటేశ్వర స్వామి బహుమతిని అందజేసిన చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్-పుష్పలత. వారితో పాటు ముత్యాలు, శంకర్,రవి,సుధాకర్,జనార్ధన్ గౌడ్,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతి వేడుకల్లో పాల్గొని ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి





**ప్రజావాణి ఏప్రిల్:11 కామారెడ్డి జిల్లా ప్రతినిధి :** ఈరోజు కామారెడ్డి పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే గారి విగ్రహానికి జయంతి సందర్భంగా ఘన నివాళ్ళర్పించిన, టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, వారు మాట్లాడుతూ,సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతావాది,మహాత్మ జ్యోతిబాపూలే గారి జయంతి సందర్భంగా, వారి సేవలను స్మరించుకుంటూ...వారికి ఘన నివాళులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో,మున్సిపల్ కౌన్సిలర్లు,గడ్డమీది మహేష్, మాజీ కౌన్సిలర్లు,పంపరి లక్ష్మణ్,జూలూరి సుధాకర్,సలీం,చాట్ల వంశీ,జమీల్,చేవెళ్ల రాజు,పిడుగు సాయి బాబు, గంగుల్ రెడ్డి,నర్సల్లా మహేష్,బండారి శ్రీకాంత్,కోటి,బల్ల శ్రీనివాస్, రాశేఖర్,కర్ణాకర్, పండు శ్రీకాంత్,మెహర్ బాబా,గంగాధర్,ఉన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 11:**మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో ఆయన విగ్రహానికి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహానుభావుడని పేర్కొన్నారు. 1873 సెప్టెంబర్ 24న ఆయన స్థాపించిన సత్యశోధక్ సమాజ్ ద్వారా దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు సాధించేందుకు నిరంతరం పోరాటం చేశారని తెలిపారు. ఈ సంఘంలో అన్ని కులాలు, మతాలకు చెందిన ప్రజలకు సమాన అవకాశాలు కల్పించబడినట్లు వివరించారు.భారతదేశ సామాజిక సంస్కరణ ఉద్యమంలో జ్యోతిరావు పూలే ప్రముఖ స్థానాన్ని సంపాదించారని, ఆయన తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలిచారని కొనియాడారు. 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించడం ద్వారా మహిళా విద్యకు నాంది పలికారని గుర్తుచేశారు.అణగారిన వర్గాలు, మహిళల అభివృద్ధి కోసం విద్యను ఆయుధంగా ఉపయోగించిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, మాజీ కౌన్సిలర్ పెంచాల శ్రీధర్ రమాదేవి, పూదరి చంద్రశేఖర్, మండల ఉపాధ్యక్షుడు సలేంద్ర రాములు యాదవ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బేతవోలులో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**చిలుకూరు ఏప్రిల్11 (ప్రజావాణి):** సంఘసంస్కర్త, అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి, కుల నిర్మూలన కోసం కృషిచేసిన మహాత్మ, సామాజిక సమానత్వం కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, మహిళల విద్యాభివృద్ధి కోసం పోరాటం చేసిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే అని బేతవోలు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొనియాడారు. బేతవోలు పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు క.కృష్ణ మహాత్మ జ్యోతిరావు పూలే జీవిత చరిత్ర మొత్తం చక్కగా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చందా శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, వీరబాబు, సౌరీ, వెంకన్న, ఉపేందర్, కల్పన, శ్రీరామ్ , ప్రకాశం , వెంకటేశ్వర్లు, నరసింహారావు, మైసయ్య, లాల్ మహమ్మద్ , రాజ్యం పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

- 70 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, ఒక ట్రాలీ స్వాధీనం
- బెల్ట్ షాప్‌లపై చర్యలు



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 11:**పట్టణంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు పెద్దపల్లి పోలీసులు శనివారం ఉదయం సాగర్ రోడ్డులో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ ఆపరేషన్‌ను పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర్ రోడ్డులోని ఇళ్లను తనిఖీ చేసి, సరైన ధ్రువపత్రాలు లేని 70 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, ఒక ట్రాలీని స్వాధీనం చేసుకున్నారు.అలాగే బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వారి వద్ద నుండి మద్యం సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ జి. కృష్ణ మాట్లాడుతూ, పట్టణంలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చి కిరాయికి నివసిస్తున్న వారి వివరాలను సేకరించాలని కాలనీ వాసులకు సూచించారు.అదేవిధంగా నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# సుల్తానాబాద్ మినీ ట్యాంక్ బండ్‌కు గ్రీన్ సిగ్నల్

- రూ. 8.77 కోట్లు మంజూరు
- జీవో నెం. 170 జారీ
- నెరవేరిన సుల్తానాబాద్ ప్రజల చిరకాల స్వప్నం



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 11:**సుల్తానాబాద్ పట్టణంలోని ఊర చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు రూ. 8 కోట్లు 77 లక్షల 50 వేల నిధులను మంజూరు చేస్తూ జీవో నంబర్ 170 ద్వారా ఉత్తర్వులు జారీ చేయబడినట్లు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుల్తానాబాద్ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా కోరుకుంటున్న మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం ఇప్పుడు సాధ్యమవుతుండడం ఆనందకరమన్నారు. గత ప్రభుత్వ కాలంలో అభివృద్ధి చెందని ఊర చెరువుకు ఇప్పుడు కొత్త ఊపిరి లభించిందని పేర్కొన్నారు.గతంలో చెరువు అభివృద్ధిపై ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, పట్టుదలతో కృషి చేసి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. చెరువు కట్ట దెబ్బతిని ప్రమాదకర పరిస్థితులు ఏర్పడిన విషయాన్ని గుర్తుచేస్తూ, సాగునీటి సమస్యలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు.ప్రస్తుతం మంజూరైన నిధులతో చెరువును ఆధునికీకరించి మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేస్తామని, వెంటనే టెండర్లు పిలిచి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.ఈ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు వారికి ఎమ్మెల్యే విజయరమణ రావు కృతజ్ఞతలు తెలిపారు.చెరువు అభివృద్ధి వల్ల సాగునీటి స్థిరీకరణకు తోడు సుల్తానాబాద్ పట్టణంలో భూగర్భ జలాల మట్టాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. సుల్తానాబాద్, సుగ్లాంపల్లె, కందునూరుపల్లె తదితర గ్రామాల రైతులకు ఇది ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధిలో భాగంగా ఈ ప్రాజెక్టు కీలకంగా నిలుస్తుందని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుల్తానాబాద్ ప్రాంత ప్రజలు, పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు నిధులు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఐఏఎస్ పై 'ఆదివాసి' ప్రేమ ..!

- రాహుల్ కు ఆదివాసి వికాస రత్న బిరుదు
- మన్యానికి చేసిన సేవలకు గుర్తింపు.






**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 11):** కొండకోనల్లో నివసించే గిరి బిడ్డలకు అయన అండదండగా ఉన్నారు. అక్షర జ్యోతులు వెలిగించారు. వారి సంస్కృతికి వారధిగా నిలిచారు. ఆచార, సంప్రదాయాలను గౌరవించారు. 'ధ్రువతార'గా నిలిచారు. అందుకే గిరి బిడ్డలు వీరి సేవలను గుర్తించారు. 'ఆదివాసీ వికాసరత్న' అంటూ అభినందించారు. ఓ ఐఏఎస్ ను ప్రేమగా గౌరవించుకున్నారు. ఆయనే భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి....

ఆదివాసి వికాసరత్న బిరుదు ప్రధానం :

భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ కు ఆదివాసి జేఏసీ తరపున ఆదివాసీ వికాసరత్న బిరుదును ప్రధానం చేశారు. భద్రాచలంలో శుక్రవారం ఆదివాసి జేఏసీ నిర్వహించిన గిరిజన ఇలవేల్పుల చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం జరగగా, మంత్రి సీతక్క పాల్గొన్నారు. మంత్రి, పలువురు ఎమ్మెల్యేల సమక్షంలో ఐటిడిఏ పిఓ రాహుల్ ఈ బిరుదును స్వీకరించారు. అడవి బిడ్డల ఆత్మ బంధువుగా, కొండ కోనల్లో నివసించే ఆదివాసీల కష్టాలను తన కష్టాలుగా భావించి క్షేత్రస్థాయిలో పిఓ రాహుల్ చేసిన కృషి అనన్యం అని ఆదివాసి జేఏసీ ఈ సందర్భంగా అభిప్రాయపడింది. గిరి ప్రాంతంలో అక్షర జ్యోతులు వెలిగించడంలో, ఆధునిక వైద్య సౌకర్యాలు చేరవేయడంలో, వ్యవసాయ ప్రగతికి పీఓ చూపిన చొరవ అభినందనీయం అని పిఓను మంత్రితోపాటు పలువురు ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా అభినందించారు. ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలు మరియు విశిష్ట అస్తిత్వాన్ని కాపాడటంలో పీఓ ఒక రక్షణ కవచంలా నిలిచారని ప్రశంసల జల్లు కురిపించారు. మానవీయ కోణంలో పీఓ తీసుకున్న నిర్ణయాలు గిరిజన యువత భవిష్యత్ కు బంగారు బాటలు వేశాయని అభిప్రాయపడ్డారు

మన్యంలో పిఓ సేవలకు గుర్తింపు :

భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తున్న బి.రాహుల్ గిరి బిడ్డల మన్ననలను పొందారు. ఆయన పరిపాలనలో గిరిజన ప్రాంతాలు అభివృద్ధి బాటలో పడుతున్నాయి. విద్య, వైద్య, వ్యవసాయ అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే, గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాల రక్షణకు పెద్దపీట వేస్తూ వస్తున్నారు. భద్రాచలంలో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియం అందరి దృష్టి ఆకర్షిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో పాటు, రాష్ట్ర గవర్నర్ కూడా ప్రత్యేకంగా కొనియాడటం జరిగింది. దీంతోపాటు ఇటీవల భద్రాచలంలో గిరిజన మార్ట్ ఏర్పాటు చేసి అటవీ ఫలాలు ప్రజలకు అందేలా చేశారు. ప్రధానంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించారు. ఇదిలా ఉంటే గిరిజన ఇలవేల్పులకు సంబంధించి ప్రత్యేక పుస్తకం తీసుకొచ్చారు. తరతరాల చరిత్రకు ఇది నిదర్శనంగా చెప్పవచ్చు. భావితరాలకు ఎంతో ఉపయోగకరంగా ఈ పుస్తకం ఉంది. విద్యా వ్యాప్తికి ఎంత చేయాలో అంత చేశారు. ఉద్దీపకం పుస్తకం ద్వారా గిరిబిడ్డలకు ఇంగ్లీషు సులభతరం చేశారు. ఉన్నత విద్యారంగ అభివృద్ధి కోసం పిల్లలకు ఆర్థిక ప్రోత్సాహకాలు, లాప్టాపుల బహుకరణ చేశారు. తరచూ విద్యాలయాలను సందర్శిస్తూ పిల్లలకు మార్గదర్శకంగా నిలిచారు. అందుకే గిరి బిడ్డలు ప్రగతి పదం వైపు ముందుకు సాగుతున్నారు. వారి తల్లిదండ్రుల్లో ఆనందం వెల్లువెత్తుతోంది. రాహుల్ సృష్టించిన అద్భుతాలు గిరిజన లోకానికి ఆనందదాయకంగా మారింది. అందుకే ఆదివాసీలు రాహుల్ పట్ల ప్రత్యేక ప్రేమ ప్రదర్శిస్తున్నారు. ఆదివాసి వికాసరత్న అంటూ బిరుదుని అంకితం చేశారు. ఐటీడీఏ పీవో రాహుల్ కోయ భాషలో మాట్లాడటం వారిని అమిత ఆనందానికి గురి చేస్తోంది.

# భద్రగిరి మార్ట్ పై ఐటీడీఏ పీవో రాహుల్ కు ప్రశంసలు

- ఆదివాసి గిరిజన మహిళలు, రైతులకు ఆర్థికంగా చేయూత భద్రగిరి మార్ట్
- భద్రగిరి మార్ట్ లో సేంద్రీయ న్యూట్రీషన్లు నిత్యావసర సరుకులు







**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 11):** ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఆదివాసి గిరిజన మహిళలు రైతులకు ఆర్థికంగా చేయూత అందించడానికి ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రారంభించిన భద్రగిరి మార్ట్ లోని సేంద్రియ, న్యూట్రిషన్కు సంబంధించిన నిత్యవసర సరుకులు ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ న్యూఢిల్లీ డైరెక్టర్ వమాలి దికాకు గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, టిసి ఆర్టిఎన్టి డైరెక్టర్ సమజ్వాల, ములుగు ఐటీడీఏ పీవో దివాకర్ సమక్షంలో ఆమెను ఘనంగా సన్మానించి, నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందని, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. శనివారం రోజు హైదరాబాదులోని డిఎస్ఎస్ భవనంలో ఆంధ్ర, తెలంగాణలోని ఐటీడీఏల ప్రాజెక్టు అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో ఐటీడీఏల అభివృద్ధి, అర్హులైన నిరుపేదలైన గిరిజనుల కుటుంబాలకు అందించవలసిన సంక్షేమ పథకాల అమలు గురించి నిర్వహించిన వర్క్ షాపులో భద్రాచలం ఐటీడీఏ తరపున పాల్గొనడం జరిగిందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 70 ఎస్ఎస్సి గ్రూపు మహిళలు, ఆదివాసి గిరిజన మహిళలు సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని, తయారుచేసిన మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్లు, వివిధ రకాల పచ్చళ్ళు, తృణధాన్యాలు, గిరిజన రైతుల నుండి సేకరిస్తున్న వ్యవసాయ ఉత్పత్తులు, జిసిసి ద్వారా అటవీ ఉత్పత్తుల సేకరణ, భద్రగిరి మార్ట్ కు సంబంధించిన నిత్యవసర సరుకులతో పాటు, బుక్లెట్ ను డైరెక్టర్ కు అందించి భద్రగిరి మార్ట్ నిర్వహణ గురించి పూర్తిస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ న్యూఢిల్లీ డైరెక్టర్ వమాలి దిక మాట్లాడుతూ అడవులలో నివసించే ఆదివాసి గిరిజన మహిళలు, రైతులు, ఎస్సి హెచ్జి గ్రూప్ మహిళలు సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకొని మార్కెట్ సౌకర్యం లేక, ఇబ్బంది పడుతున్న వాస్తవాలను గమనించి, వారు ఆర్థికంగా బలోపేతం కావడానికి భద్రాచలంలో భద్రగిరి మార్ట్ నెలకొల్పి, వారు తయారు చేసిన నిత్యవసర సరుకులను మధ్య దళారుల పాలు కాకుండా, కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా వెసులుబాటు కల్పించిన ఐటీడీఏ పీవో బి.రాహుల్ ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆమె అన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లో మొత్తం 14 ఐటీడీఏలు గిరిజనుల సంక్షేమం కొరకు పాటుపడుతున్నాయని, మిగిలిన ఐటీడీఏలలో కూడా ఇటువంటి గిరిజన మార్ట్ లు ప్రారంభించి, గిరిజనుల వ్యవసాయ ఉత్పత్తులు, ఇతర ఆహార పదార్థాలు కొనుగోలు చేసి చేయూత అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రాలోని ఐటిడిఏ పిఓలు, డిటిడిఓలు, ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాటసారుల దాహార్తి తీర్చడం మహా పుణ్యం.

**కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 11 :**బాటసారుల దాహార్తి తీర్చడం మహా పుణ్యం అని కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు,కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ గుండారం సర్పంచ్ జంగిలిపోచాలు అన్నారు.శనివారం రోజున పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారి కమాన్ పూర్ క్రాస్ రోడ్డు గుండారం వద్ద తాజ్, ఫ్రెండ్స్ యజమానులు కామెర శంకర్,జబ్బర్ ఖాన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేసవిలో బాటసారుల దాహార్తి కొరకు చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయమని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి దప్పిక సమయంలో ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందని అన్నారు. ప్రధాన రహదారిపై పెట్టడం వల్ల బాటసారిలకు ఎంతో ఉపయోగకరంగా మారుతుంది అని స్పష్టం చేశారు.అలాగే ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి గుర్తింపు పొందాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుండారం ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్,వార్డు సభ్యులు బొడ్డు రవి,దామెర దేవయ్య, మాజీ సర్పంచ్ పిడుగు నరసయ్య,సింగరేణి సంస్థ ఫిట్ సెక్రటరీ గోపాల భూమయ్య,చల్లగొండ సంతోష్,గడ్డం శ్రీనివాస్,బొజ్జ సతీష్,గొల్లపల్లి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం, ఏప్రిల్ 12, 2026

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.

- పూలే స్ఫూర్తితో సమ్మెను ఉధృతం చేస్తాం.
- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్.



**మంథని. మన ప్రజావాణి.** మంథనిలో ఈరోజు ఎన్ పీడీ సీ ఎల్ డి ఈ కార్యాలయం ముందు సమ్మె శిబిరం వద్ద మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది . విద్యుత్ సంస్థలు పనిచేస్తున్న ఆర్టిజన్లు ఆర్మాండ్ పేస్ రేటి కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని గత నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నాం ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులు అనేక సంవత్సరాలుగా చాలీచాలని జీతాలు తీసుకుంటూ కుటుంబాలను పూజించుకుంటున్నారని మీరు కనీసం ఉద్యోగులుగా చూడటం లేదని వివరించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో జ్యోతిబాపూలే జయంతి స్ఫూర్తితో సమ్మె ఉధృతం చేస్తామనిచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొ౹రెశికల సురేష్ వేల్పుల సురేష్ బాబు రవి విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు

# సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 11** గరిడేపల్లి మండలంలోని శీతల తండా గ్రామపంచాయతీ యందు సర్పంచ్ గుగులోతు లక్పతి గారి ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ 1,30,000 చెక్కులను గుగులోతు జానీయా గుగులోతు అంబాలి గుగులోతు రంజిత్ భూక్య పాప గారికి మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులను గూగుల్లో సునీత భర్త కృష్ణ మరియు గుగులోతు సునీత భర్త బాలు గుగులోతు కాంత భర్త బాలు విజయ భర్త రవి గుగులోతు హనీమీ భర్త కమల గుగులోతు సక్కుబాయి భర్త చిన్న లచ్చిరాం గుగులోతు బుల్ల భర్త బాలు వీరికి గాను ఏడులక్షల రూపాయల చెక్కులను ఈరోజు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ గుగులోతు లక్పతి గ్రామ పార్టీ అధ్యక్షుడు గూగుల్ వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ శౌరి గారు వార్డు మెంబర్ కృష్ణనాయక్ గ్రామ పెద్దలు మిట్ట నాయక్ గారు కృష్ణ నాయక్ తావూరియా గూగుల్ లచ్చిరా పాల్గొనడం జరిగినది

# లక్ష్మీపూర్ గ్రామాభివృద్ధియే మా లక్ష్యం

- సర్పంచ్ ముక్కిస కవిత -రత్నాకర్ రెడ్డి



**బెజ్జంకి,ఏప్రిల్ 11(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో రాష్ట్ర ఎస్సీ సెల్ చేర్మెన్,మానకొండూరు శాసన సభ్యులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు 5 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ ముక్కిస కవితా- రత్నాకర్ రెడ్డి, బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి సిసి పనులనుప్రారంభించారు.గ్రామ సర్పంచ్,బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు.బెజ్జంకి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్, బైరా సంతోష్, ఉపసర్పంచ్ గంగాధర హరీష్, వార్డు సభ్యులు పాకాల శ్రీనివాస్ రెడ్డి, అనుమాస సంధ్య, అనసూర్య, రాంరెడ్డి,రెడ్డి రామకృష్ణ రెడ్డి, చిలువేరు రాజిరెడ్డి, పల్లె రాజు రెడ్డి, లక్ష్మారెడ్డి, ముక్కెర కనకయ్య, కొమ్ముల రవి తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు ఫూలే

- పూలే ఆశయాలను సాధించాలి.. మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు..
- కోదాడ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా పూలే జయంతి..




**కోదాడ, ఏప్రిల్ 11/ ప్రజావాణి :**అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. శని వారం కోదాడ మునిసిపల్ కార్యాలయం లో పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పూలే మహిళా విద్యకు, సామాజిక సమానత్వానికి బాటలు వేసిన మహనీయుడన్నారు. సంఘ సంస్కర్త గా నాడు సమాజం లో ఉన్న రుగ్మతలను రూపు మాపడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగ శీలి అన్నారు. పూలే అభ్యుదయ భావాల తోనే సమాజ చైతన్యం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కౌన్సిలర్ లు సిబ్బంది ఉన్నారు.

# మట్టి టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్థులు, ఉపాధి హామీ కూలీలు



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 11:**పెద్దపల్లి మండలం పాలితం గ్రామ రెవెన్యూ శివారులో మట్టి తరలిస్తున్న టిప్పర్లను గ్రామస్థులు, ఉపాధి హామీ ఈ జి ఎస్ కార్మికులు శుక్రవారం అడ్డుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ, ప్రస్తుతం మట్టి త్రవ్వకాలు జరుగుతున్న ప్రదేశంలో గత సంవత్సరం తాము ఉపాధి హామీ పథకం కింద పనులు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పుడు గుట్టలను త్రవ్వడం వల్ల తమకు పనులు లేకుండా పోతాయని, జీవనోపాధిపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని, మట్టి త్రవ్వకాలను నియంత్రించాలని వారు డిమాండ్ చేశారు.

# సమానత్వం సామాజిక న్యాయం నాణ్యమైన విద్య కై కృషి చేసిన మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయాల స్ఫూర్తి భావితరాలకు అందించాలి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు







**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి) ఏప్రిల్ 11** నల్లగొండ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే ద్వి శతాబ్ది ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు ఆహుతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల వారి అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని ప్రత్యేకించి విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ లతోపాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని వసతి గృహాలలో ఇంకా సౌకర్యాలు అభివృద్ధి చేయాల్సి ఉందని ఆయన చెప్పారు విద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున 200 కోట్ల రూపాయల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని ఇందులో ఒకేసారి 2,600 పిల్లలు చదువుకోవచ్చని అన్నారు అలాగే నియోజకవర్గానికి ఒక తెలంగాణ మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు వెల్లడించారు ఈ పాఠశాలలో విద్యార్థులు ఇంటి వద్ద నుండి బస్సులో తీసుకువెళ్లే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని తెలిపారు వెనుకబడిన తరగతుల వారికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతున్నదని ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద జిల్లాలో 12 మందికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని అలాగే కులాంతర వివాహం చేసుకున్న 21 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహకారం అందించడం జరిగిందని చెప్పారు అలాగే వెనుకబడిన తరగతుల సంఘాల ప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని విద్యార్థులు బాగా చదువుకోవాలని మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రశ్నించే మనస్తత్వాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని ఇందులో భాగంగా శనివారం క్లాక్ టవర్ చౌరస్తానుండి నో డ్రగ్స్ క్యాంపెయిన్ కింద ర్యాలీ నిర్వహించినట్లు కలెక్టర్ వెల్లడించారు నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సంఘసంస్కర్త మాత్రమే కాదని మహిళా చదువు కోసం పోరాటం చేసిన వ్యక్తిఅని సమాజంలో అందరూ సమానమని సమానంగా ఉండాలని ఆలోచించారని మహిళా విద్యకై కృషి చేసిన మహానీయుడని వారి జీవిత చరిత్రను విస్తృతంగా విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు ఎమ్మెల్సీ నెలకుంటి సత్యం మాట్లాడుతూ సుమారు 200 సంవత్సరాలకు పూర్వం సమాజంలో పాతుకుపోయిన కులవివక్షతకు వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిరావు పూలే కృషి చేశారని కుల వ్యవస్థ నిర్మూలనకు దేశంలో అనేక ఉద్యమాలు జరిగాయని అన్నారు ఆ రోజుల్లో చదువుకునేందుకు అవకాశం కూడా లేని వారికి ప్రత్యేకించి మహిళలకు విద్యను అందించేందుకు జ్యోతిరావు పూలే కృషి చేశారని సమాజ చైతన్యానికి విద్యనే ముఖ్యమని భావించారని అన్నారు ఎన్నో ఉద్యమాలు జరిగినప్పటికీ దేశంలో ఇంకా కుల వ్యవస్థ కొనసాగుతున్నదని కుల వ్యవస్థకు వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిరావు పూలే ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రస్తుతం కేటాయిస్తున్న బడ్జెట్ సరిపోదని అధిక నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని అలాగే బిసి రిజర్వేషన్ మహిళల ఉపకోట కోసం పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్ వున్న కైలాస్ నేత మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ మరగానినవీన్ గౌడ్ అడిషనల్ ఎస్పీ రమేష్ జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు చెక్కిలం రామరాజు దుడుకు లక్ష్మీనారాయణ పాలడుగు నాగార్జున కొండూరు సత్యనారాయణ నేలపట్ల సత్యనారాయణ వెంకన్న గౌడ్ భాష్పాక హరి కిషన్ చొల్లేటి రమేష్ కేశబోయిన శేఖర్ మిర్యాల యాదగిరి రాపోలు పరమేష్ చిక్కాల రాములు కంది సూర్యనారాయణ కే శివ కొంపల్లి బిక్షపతి ముంతాజ్ కరుణాకర్ గౌడ్ వాసుదేవ వెంకట నరసయ్య పంకజ్ జాదవ్ తదితరులు మాట్లాడారు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి డిప్యూటీ మేయర్ అమీర్ అలీ స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ స్థానిక తహసిల్దార్ పరశురాం ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యార

# మహనీయులను అర్థం చేసుకుంటేనే చరిత్ర సృష్టిస్తాం...

- అవమానం..బానిసత్వం రూపుమాపేందుకే నా పోరాటం
- పోరాటం చేసే ప్రతి వ్యక్తిని ప్రోత్సహించేది అగ్రవర్ణాలే
- మన ఓట్లతో గెలిచి సమాజం గురించి ఆలోచన చేయని దుద్దిళ్ల
- రెండున్నర ఏండ్లలో తమ్ముడికి పదవి ఇప్పించిన చరిత్ర ఆయనదే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్








**మంథని,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 11:**అట్టడుగు వర్గాల కోసం ఆనాడే ఆలోచన చేసిన మహనీయులను అర్థం చేసుకోకపోతే చరిత్ర సృష్టించలేమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహనీయుల మాసోత్సవాల్లో బాగంగా రామగిరి మండలం సెంటనరీ కాలనీలో మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహానికి దీక్షాపరులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... తల్లిదండ్రుల ను చూడకపోయినా చిన్నప్పటి నుంచే న్యాయబద్దంగా సమాజం కోసం భవిష్యత్ కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. 1998లో తనకు అవమానం అంటే అర్థం అయిందని, దౌర్జన్యం, గుండాయిజం అంటే మంథనిలోని క్రీడామైదానంలో చూశానని తెలిపారు.ఎక్కడి నుంచే క్రికెట్ చూసేందుకు వచ్చి గ్రౌండ్‌లో నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని మంథనికి చెందిన మరో వ్యక్తి మధ్యలో ఆపి కొడుతుంటే చూసి ఇంత అన్యాయమా అని బాధలో ఆలోచన చేసి అవమానం బానిసత్వాన్ని రూపుమాపేందుకు నియోజకవర్గంలో యుద్ధం మొదలుపెట్టానని అన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే,డా బీఆర్ అంబేద్కర్‌ల గురించి 2011లో శంకర్‌లాల్ ద్వారా తెలుసుకుని అర్థం చేసుకుని ఆనాటి నుంచి ఇప్పటి వరకు వారి ఆశయాల కోసం పనిచేస్తున్ననని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఓడిపోయిన తర్వాతనే మహనీయులను వాడుకుంటున్నరని మాట్లాడుకుంటున్నారని,కానీ 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 2015లోనే జ్యోతిబా పూలే క్యాంస విగ్రహం ఆవిష్కరణ చేశామని, రాష్ట్రంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం ఇక్కడే మొదటిదని ఆయన అన్నారు.తాను ఎమ్మెల్యేగా గెలిచిన మరుసటి సంవత్సరం నుంచే మహనీయుల మాసమని ప్రచార కర్యక్రమం నిర్వహించినట్లు ఆయన గుర్తు చేశారు.చాలా మంది ఇప్పటి వరకు అనుకుంటూనే ఉన్నరని మహనీయుల గురించి ఎంత చెప్పినా పుట్ట మధు ఓడిపోయాడని చులకనగా చూస్తూ అపహాస్యం చేస్తున్నరని,కానీ మహాబారతంతో అర్జునిడి లక్ష్యం ఏవిధంగా ఉంటుందో అదే విధంగా తనకు అంతిమ విజయం కన్పిస్తుందన్నారు. ఓటమిలో కూడా గెలుపును చూశానన్నారు. మహనియుల చరిత్ర చెప్తున్నం కనుకనే నిన్నటి వరకు ఉచితంగా ఓట్లు దండుకుని గెలిచిన మంథని ఎమ్మెల్యే ఈనాడు వేయి రూపాయలుపెట్టి ఓట్లు కొంటున్నాడని అయన అన్నారు.ఆనాడు కాన్సీరాం పదేపదే ప్రభుత్వాలను కూలదోస్తున్న రని అడిగితే ఎన్నిసార్లు ఎన్నికలకు వస్తే అన్నిసార్లు నా సమాజానికి పైసలు వస్తయని సంతోషపడ్డదని,అలాగే ప్రస్తుతం తాను సంతోషపడుతున్నానని అన్నారు.పదేండ్లు మనం అధికారంలో ఉన్నం ఓసీలకు, మన కులాలకు వ్యతిరేకమని కొందరు పిచ్చికూతలు కూస్తున్నరు కానీ పదేండ్లలో ఏ ఒక్క అగ్రవర్ణాన్ని ఇబ్బంది పెట్టని చరిత్ర చూపామన్నారు. ఈనాడు సమాజం ధ్వంసమైతాందని,లారీల కిందపడి చనిపోయిన వారిని ఆ కుటుంబం రాకముందే పోస్టుమార్టం రూంలో పడేస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ కులాలకు వ్యతిరేకం కాదని, మహాత్మపూలే, అంబేద్కర్‌లాంటి మహనీయుల పోరాటానికి అగ్రవర్ణాలే బ్యాక్ గ్రౌండ్‌గా నిలిచారని,పోరాటం చేసే ప్రతి వ్యక్తికి బ్యాక్ గ్రౌండ్ ఉండి ముందుకు నడిపిచ్చిన వాళ్లు అగ్రవర్ణాలే అని అన్నారు. వందల సంవత్సరాల ముందు నుంచి చైతన్యవంతులు, ఆలోచన పరులు,సమాజాన్ని మేలుకొలుపాలనే వారు ఉంటరని,ఆనాడు పూలేకు అంబేద్కర్‌కు సహకారం చేసింది బ్రాహ్మణులేనని, తనకు ఈనాడు సహకారం అందించేది బ్రాహ్మణులే అని అన్నారు.గతం నుంచి ప్రభుత్వాలు ఎన్ని పథకాలు ఇచ్చినా,ముందుకు తీసుకెళ్లాలని ఆశించినా వెనుకబడే ఉన్నామని దానికోసమే ఈ పోరాటమన్నారు.మంథని నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే మన సమాజం గురించి ఏనాడు ఆలోచన చేయలేదని, నియోజక వర్గ అభివృద్ధి కోసం ఆలోచన చేయలేదన్నారు.రాజ్యాంగం ఎప్పుడైతే మనకు అర్థం అయిందో,ఎప్పుడైతే ఏ విధంగా దేశాలు ముందుకు వెళ్తున్నయ్,నియోజకవర్గాలు ముందుకెళ్తయో అర్థం కావడం మూలంగానే వాళ్ల గురించి మాట్లాడుతున్నామే కానీ వాళ్లతో భూమస్యలు లేవు కుటుంబపంచాయతీ లేదు,ఆస్తుల సమస్యలేదని కేవలం మా ఓట్లు వేసుకున్న మీరు మా గురించి మా సమాజం గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదనే పోరాటం చేస్తున్నామన్నారు. ఓడేడ్ గ్రామంలో ఓ యువకుడు స్ఫాఫ్ట్‌వేర్ ఉద్యోగం నుంచి తొలగించడంతో తీవ్ర మనస్థాపానికి గురై తన కుటుంబానికి అండగా నిలువలేకపోతున్నానని చనిపోయాడని,అందుకు కారణం మనం ఓటు వేసి గెలిపించిన నాయకులు కాదా అని ప్రశ్నించారు.మానీఫెస్టో రాసి అందులో పొందుపర్చిన ఒక్క అంశాన్ని అమలు చేయకుండా 370 హమీలను పూర్తి చేసినని అబద్దాలు చెప్తున్నాడని ఆయన వివరించారు.దీనిపై ప్రశ్నించే తత్వం రాకపోతే వెనుకబడే ఉంటామన్నారు.బీసీలు మహనీయుల చరిత్ర ఎప్పటి వరకు వినరో అప్పటి వరకు చరిత్ర సృష్టించరన్నారు. అలాగే ఎస్సీలను ప్రేమించకుండా కలుపుకుని పోనంత వరకు మనం కిందకే పోతామన్నారు. ప్రతి బీసీ పూలే చరిత్ర వినాలని ఆయన పిలుపునిచ్చారు.ఆనాడు పూలేను గురువుగా స్వీకరించి అర్థం చేసుకున్నడు కనుకనే అంబేద్కర్ అంత గొప్పవాడయ్యారన్నారు. ఈనాడు బీసీల్లోని కులాలను వేరు చేసుకుంటూ పటేల్, గౌడ్,ముదిరాజ్,యాదవ్ అంటూ జెట్కాలు పెట్టుకుంటున్నామని, ముందు ఆ జెట్కాలను పెట్టుకోవడం మానుకోవాలన్నారు.కేవలం బీసీలు అంటే అన్ని కులాలను కలుపుకుపోవాలే కానీ అందులో విభజన చేసుకోవద్దన్నారు.కులాల పేరుతో మనల్ని విభజించారని, మనలో వైషమ్యాలు పెంచారని ఆయన గుర్తు చేశారు. మాల మాదిగలు,బీసీలను కలువకుండా చేసిన చరిత్రను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.తాను ఈనాడు ఏ కుల సంఘ మీటింగ్‌కు వెళ్లడం లేదని, కేవలం బీసీల మీటింగ్ అంటేనే వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఆనాడు బీసీలకు రిజర్వేషన్‌లు ఉండాలని కోరుకున్న అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ మనకు దూరం చేసిందని,ఒక్కవర్గానికి చెందినవారని ప్రచారం చేసిందన్నారు.అంబేద్కర్ రిజర్వేషన్‌ల పుణ్యాన ఈనాడు ఎస్సీలు అసెంబ్లీ, పార్లమెంట్‌లో కూర్చుంటరనే విషయాన్ని బీసీలు గుర్తించాలన్నారు.ఆనాడు అంబేద్కర్‌ను అర్థం చేసుకుని ఆయన వెంట ప్రయాణం చేసి ఉంటే ఇప్పటికే గొప్పగా ఎదిగివాళ్లమని అన్నారు. నియోజకవర్గంలో 40ఏండ్లు ఒక కుటుంబం ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న మనల్ని విడగొట్టి వాళ్ల రాజ్యం ఏలుతాండ్లని, ఒండున్నర ఏండ్లలో అన్న తర్వాత తమ్ముడికి పదవి వచ్చిందే తప్ప మరొకరికి పదవులు ఇచ్చారా అని ప్రశ్నించారు. మహనీయుల చరిత్ర చెప్పడం మూలంగానే కాంగ్రెస్‌పార్టీలో ఐదు, పదిశాతం మందికి పదవులు ఇచ్చి గౌరవిస్తున్నారనే విషయాన్ని చాటి చెప్పాలన్నారు.బీసీలు మహనీయుల చరిత్రను అర్థం చేసుకోవాలని, ఆ దిశగానే తన పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.అనంతరం మంథనిలోని జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సహపంక్తి బోజనం ఏర్పాటు చేయగా మంథని మాజీ మున్సిపల్‌చైర్‌పర్సన్ పుట్టశైలజ దీక్షపరులకు బోజనం వడ్డించారు.

# ప్రయాణికుల దాహం తీర్చడం మహాపుణ్యం

- మండుటెండల్లో ప్రయాణికులకు చలివేంద్రం ఏర్పాటు.
- గత ఐదు సంవత్సరాలుగా నిరంతర సేవ కార్యక్రమం.




**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 11 :**పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని ముస్త్యాల గ్రామంలో మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. మండుటెండల్లో ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,గోదావరిఖని, మంథని ప్రధాన రహదారిపై గత ఐదు సంవత్సరాలుగా, చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. ప్రయాణికులకు ఈసారి కూడా చలివేంద్రం ఏర్పాటు చేయడంతో హర్షం ఓపెన్ చేశారు.మంథని,కాళేశ్వరం మార్గంలో రోజూ వందలాది మంది ప్రయాణించే ఈ రహదారిపై తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.ఈ సమస్యను గుర్తించిన లావణ్య,వెంటనే స్పందించి చలివేంద్రం ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.జ్ఞాపకార్థంగా సేవా కార్యక్రమం రామగిరి నంబమ్మ,కన్నం బొందయ్యల జ్ఞాపకార్థంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం విశేషం.ఈ సేవా కార్యక్రమం ద్వారా వారికి ఘన నివాళి అర్పించినట్టయింది.సేవలో ముందుండే నాయకత్వం ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపడంలో లావణ్య ఎప్పుడూ ముందుంటారని గ్రామస్థులు ప్రశంసిస్తున్నారు. ఎండల తీవ్రత మధ్య దాహార్తిని తీర్చేందుకు చేసిన ఈ ప్రయత్నం,ఆమె ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను మరోసారి స్పష్టం చేసింది. ప్రశంసల వర్షం,ఈ కార్యక్రమాన్ని స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు అభినందిస్తూ,లావణ్య సేవా తపనకు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజల కోసం ఎప్పుడూ ముందుండే నాయకురాలిగా ఆమెకు మరింత పేరు ప్రతిష్ఠలు రావాలని ఆకాంక్షించారు.

# యాదాద్రిలో అరైవ్- అలైవ్.. ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి....

● పాల్గొన్న యాదగిరిగుట్ట పట్టణ సిఐ భాస్కర్ ట్రాఫిక్ సిఐ కృష్ణ ఎస్సై యాదయ్య.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11:**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అను సంధానంగా రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్- అలైవ్ క్యాంపెయిన్- 2026 లో భాగంగా యాదగిరిగుట్ట మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించి అధికారులు , యాదగిరిగుట్ట మున్సిపాలిటీ చైర్మన్ కౌన్సిలర్లు , గ్రామ సర్పంచులు ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు. అనంతరం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ గ్రామాల పరిధిలో ఈనెల 13 నుండి 18 వరకు చేపట్టవలసిన కార్యక్రమాల గురించి అవగాహన సదస్సు నిర్వహించటం జరిగింది. సీసీ కెమెరాలు రోడ్ సేఫ్టీ విధానాల యొక్క ప్రాముఖ్యతను అట్టి ప్రమాణాలను అందరూ తూచా తప్పకుండ పాటించాలని , మండల పరిధిలోని ఎటువంటి లా అండ్ ఆర్డర్ ఇబ్బందులు కలుగకుండా చూడాలని , సైబర్ క్రైమ్ డిజిటల్ అరెస్ట్ గురించి ప్రజలకు తెలియ జేయాలని , గంజాయి డ్రగ్స్ నుంచి యువతను కాపాడాలని , డ్రంక్ అండ్ డ్రైవ్ రాష్ డ్రైవింగ్ లను నివారించాలని , ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా పోలీసు వారిని 100 డయల్ చేసి సంప్రదించాలని , ప్రజలకు మేలు చేసే అన్ని విషయాల గురించి చర్చించి వాటిని అమలుపరిచే విధంగా కృషి చేస్తామని తెలియ జేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్ , వైస్ చైర్మన్ బరిగే రమ్య రామచందర్ , టౌన్ 3 భాస్కర్ , ట్రాఫిక్ సిఐ కృష్ణ ఎస్సై యాదయ్య అందరు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పాస్టర్ రాజు మృతి.



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 11 :**రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మృతి చెందిన ఘటన గరిడేపల్లి మండలం సర్వారం గ్రామ శివారులో శనివారం ఉదయం జరిగినది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చిలుకూరు మండలం చిన్నారి గూడెం గ్రామానికి చెందిన పాస్టర్ మాతంగి రాజు 45 ఈ ఉదయం లక్ష్మీపురం చర్చిలో ప్రేయర్ పూర్తి చేసుకొని బైక్ పై సర్వారం మీదుగా కీతవారిగూడెం చర్చికి ప్రేయర్ కోసం వెళ్తున్నాడు అదే సమయంలో సర్వారం శివారులో ఎదురుగా వచ్చిన గడ్డి మిషన్ ట్రాక్టర్ను తగలడంతో 15 అడుగుల దూరం ఈడ్చుకెల్లడంతో రాజు అక్కడికక్కడే మృతి చెందాడు రాజుకు భార్య కుమార్తె ఉన్నారు ఆయన మృతి పట్ల మండల పాస్టర్ల సంఘం సంతాపం వ్యక్తం చేసింది

# సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలి

● జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 11):** జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా,భూభారతి దరఖాస్తులు, ఎస్ఐఆర్ మ్యాపింగ్, ఇతర భూ సమస్యలపై జిల్లా కలెక్టర్ శనివారం రోజు తాసిల్దారులు, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సడలించిన నిబంధనల ఆధారంగా పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సంబంధిత దరఖాస్తులపై వెంటనే నోటీసులు జారీ చేసి, వేగవంతమైన చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని తాసిల్దారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను తాసిల్దారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత గడువులోగా అన్ని భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, డిలీషన్ ప్రక్రియను కచ్చితంగా నిబంధనలకు అనుగుణంగా మాత్రమే చేపట్టాలని సూచించారు. మరణించిన వ్యక్తుల పేర్ల తొలగింపు విషయంలో నోటీసులు జారీ చేసి, సరైన ధ్రువీకరణ అనంతరం మాత్రమే చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ ప్రక్రియలో బిఎల్వోలు క్షేత్రస్థాయిలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న పాల్వంచ, దమ్మపేట, కరకగూడెం తదితర మండలాల్లో ఉన్న అటవీ, రెవెన్యూ, ఇతర భూ సమస్యలకు సంబంధించిన సమగ్ర నివేదికలను వెంటనే సిద్ధం చేసి రేపటిలోగా సమర్పించాలని తాసిల్దారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# యాదాద్రిలో శ్రీ అండాళ్ అమ్మవారికి ఉజ్వల్ సేవ...

● స్వామివారి నిత్య రాబడి రూ. 11.45 లక్షలు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11:**తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రంలో ఆండాళ్ అమ్మవారికి ఉంజల్ సేవను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రోజు అమ్మవారికి ఉదయం అభిషేకం సాయంత్రం అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి ఉంజల్ సేవ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఉంజల్ సేవను ఆలయ పురవీధులలో ఊరేగించి భక్తులకు కను విందు చేశారు. అనంతరం భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. స్వామి వారి ఆలయ నిత్య రాబడిలో భాగంగా శుక్రవారం రోజున రూ. 11,45,649 ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు శ్రీధరాచార్యులు , కిరణ్ కుమార్ చార్యులు , మురళి కుమార్ చార్యులు , ఇంచార్జ్ చంద్రమౌళి , కొమ్మ గాని కుమార్ , ఎస్పీఎఫ్ సిబ్బంది పాండు మురళి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్...

● ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.









**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11:**యాదాద్రి భువనగిరి జిల్లా మూట కొండూరు , ఆత్మకూరు మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు , రైతు సంక్షేమ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య మూటా కొండూరు , ఆత్మ కూరు మండలాలలో శనివారం రోజు పర్యటించారు. కాటేపల్లి గ్రామంలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే ఆత్మకూరు మండలంలోని రాయపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి , ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్వేపల్లి గ్రామంలో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి , మొట్ట మొదటి సారిగా బునాది కాల్వ పారుతుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.తిమ్మాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం నిర్వహించి , మహిళా భవనానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సిద్దాపురం గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్ , సీసీ రోడ్డు మరియు వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. లింగరాజు పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొని , వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పల్లెర్ల గ్రామంలో మహిళా భవనం , సీసీ రోడ్డు , ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం మరియు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామీణాభివృద్ధి , రైతు సంక్షేమం, మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య తెలిపారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాలు ఘనంగా





**ప్రజాపాలన జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 11:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పాత కోర్టు సమీపంలో మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు అర్పించి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నాయకులు గొపగాని సారయ్య గౌడ్, బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు.విద్య ద్వారా సామాజిక మార్పు సాధ్యమని విశ్వసించి, ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, బలహీన వర్గాలు విద్యా, సామాజిక, ఆర్థిక రంగాల్లో ఎదగడానికి ఆయన విశేష కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాడూరి శ్రీమాన్, సయ్యద్ మస్రత్, ఉప్పు రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు కొట్టే స్వరూప సదానందం, దొడ్డుపల్లి జగదీష్, మంథని నర్సింగ్, టి. సుభాష్ రావు, నల్లాల సురేష్, బొంకురి నర్సయ్య, భీమోజు సురేందర్, ముక్కెర రాజేశం, నక్క సంతోష్, నక్క సతీష్, తిర్రి రాజేందర్ గౌడ్, గంగుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుక.





**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 11):** టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం భద్రాచలం నందు టీఎస్ యుటిఎఫ్ డివిజన్ విభాగం తరపున మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుక శనివారం రోజు భద్రాచలం మండల అధ్యక్షుడు కొమరం శ్రీనివాస్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ నాయకులు పి.విజయబాబు, కొమరం శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.సత్యనారాయణ మాట్లాడుతూ భారతదేశ సాంస్కృతిక పునర్జీవ పతాక జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, పూలే కుల నిర్మూలన కోసం, స్త్రీ విద్య వ్యాప్తి కై, మూఢవిశ్వాసాలు నిర్మూలన కోసం, మత చాందస భావాజాల వ్యతిరేక పోరాటంలో ఎనలేని కృషి నిర్వహించారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి ఎస్. విజయ్ కుమార్ మాట్లాడుతూ పూలే సత్యశోధక సమాజ్ ద్వారా సమతా ధర్మం కోసం పాటుపడ్డారని, దళిత, అణగారిన వర్గాల స్త్రీల విద్యాభివృద్ధి కోసం పాటుపడ్డారని తెలియజేశారు. ప్రతి యుటిఎఫ్ కార్యకర్త సామాజిక స్పృహలో భాగంగా ఆయన యొక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం ప్రధాన కార్యదర్శి పి.ఎస్.వి ప్రసాద్ బాబు, కోశాధికారి ఎస్. ఆశాలత, ఉపాధ్యక్షుడు కె.ఎం కరుణ కుమార్, ఎఫ్.డబ్ల్యూ.ఎఫ్ కన్వీనర్ కె.సైదులు, సీనియర్ నాయకులు జి.రామచంద్ర రావు, జి వెంకటేశ్వర్లు, సంస్కృతిక కమిటీ కన్వీనర్ పి.భారతి, బూర్గంపాడు మండల బాధ్యులు రామకృష్ణ, దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు ఏ.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొనడం జరిగింది.ం

# సాగుచేస్తున్న భూములకు హక్కు పట్టాలివ్వండి

- దశాబ్దాలుగా సాగుచేస్తున్న భూములకు సర్కారు హక్కులు కల్పించండి
- రాష్ట్ర మంత్రి కు స్థానిక ఎమ్మెల్యే కు వినతి పత్రాలు అందించాము
- తమకు న్యాయము చేయాలని బాదిత రైతులు కోరుతున్నారు.







**పలాస (మెలియపుట్టి)ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లాలోని నందిగాము మండలము లోనీ అన్నపురం,తమలాపురము , అలాగే మెలియపుట్టి మండలము లోనీ పాత మారేడు, కొత్త మారేడు కోట గ్రామాలకు చెందినా రైతులు సుమారు 150 ఎకరాల భూములు సాగుచేస్తున్నారు.దశాబ్దాలుగా అష్టకష్టాలు పడి వ్యవసాయము చేస్తున్న భూములకు హక్కు పట్టాలివ్వడం లేదని బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.అరుగలము ఇంటిల్ల పాది కష్టపడి భూముల్లో వ్యవసాయము చేస్తున్నామని బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.ఈ మేరకు బాదితులు ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశములో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా భూములకు పాస్ బుక్కులు ఇవ్వాలని అలాగే వన్ బి అడంగల్ లేకపోవడం వల్ల పంట కూడా అమ్ముకోలేకపోతున్నామని బోరుమన్నారు .పేరుకే మా భూమి ఎటువంటి ప్రభుత్వ పథకాలు పొందడం లేదు.తరాలు మారినా తలరాతలం మారని గ్రామస్తులు,ప్రభుత్వపరంగా గుర్తింపు భూములకు ఇవ్వాలని కోరారు ఈ సమస్య పరిష్కరము కోసము.ఎమ్మెల్యే గోవింద్,మంత్రి అచ్చన్నాయుడు కు మొరపెట్టుకుంటున్న గ్రామస్తులు. తెలిపారు.స్వాతంత్రం వచ్చి 76 ఏళ్లు గడిచిన నందిగామ మండలోని అన్నపురం, తమలాపురం. మెలియాపుట్టి మండలం పాత మారడుకోట, కొత్త మారడు కోట గ్రామాల రైతులు సాగు చేస్తున్న 150 ఎకరాల భూములు సాగు చేసుకుని పంట ప్రతిఫలం పొందడమే తప్ప ఆ భూములపై ఎటువంటి ఆధారాలు వన్బీలు గాని అడంగల్ గాని పాస్ బుక్కులు గాని లేకపోవడం వల్ల ఎటువంటి ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నామని మారుడికోట గ్రామస్తులు మజ్జి వీరన్న, పెద్దింటి సంజీవరావు, గేదెల తిరుపతరావు, మజ్జి తిరుపతిరావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మారేడుకోట గ్రామంలో రైతులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరాలు మారిన తల రాతల మారని మా గ్రామస్తుల యొక్క ఆవేదన అర్థం చేసుకోవాలని ఎమ్మెల్యే గోవిందరావు, మంత్రి అచ్చన్నాయుడులను వేడుకున్నారు. నాలుగు గ్రామాలకు సంబంధించి ఎంతో మంది రైతులు ఆయా గ్రామాలలో ఉన్న భూములుకు తగిన ఆధారాలు వన్ బి,అడంగల్, పాస్ పుస్తకాలను ప్రస్తుత వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఎమ్మెల్యే గోవిందరావు వల్ల మా భూములకు సరైన ఆధారాలు చేకూరు తాయని వినయ పూర్వకంగా వేడుకుంటున్నామని తెలిపారు. ఒకవేళ ఏదైనా ఆరోగ్య పరిస్థితులు గాని, పెళ్లి పేరంటకం లో గాని భూములు కొనుగోలు, అమ్మకం చేద్దామనుకున్నా జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నందిగాం ఎండయ్య, తమరి సూర్యనారాయణ, తమిరి రాముడు, తమిరి తాతయ్య, ఇప్పిలి వెంకట్రావు లు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు కనిపించని చలివేంద్రాలు

**ప్రజావాణి శాయంపేట :**వేసవి ప్రారంభంలోనే ఎండలు మండిపోతుండడంతొ శాయంపేట మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మండల కేంద్రానికి వచ్చి వెళ్లే ప్రయాణికులు కూలీలు గ్రామీణ ప్రజలు తాగునీటి కోసం అల్లాడేపరిస్థితి నెలకొంది మధ్యాహ్నం సమయంలో బయటకు రావాల్సిన పరిస్థితి ఉన్నందున చలివేంద్రాలు లేక దాహంతో ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతుంది ప్రతి సంవత్సరం ఇదే సమయంలో చలివేంద్రలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించే స్వచ్ఛంద సంస్థలు యువజన సంఘాలు ఈసారి కనిపించకపోవడం గమనార్థం గతంలో మండలంలోని ప్రధాన కూడలిలొ బస్సు స్టాండు రహదారుల వెంట చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు తాగునీరు అందుబాటులో ఉంచేవారు అయితే ఈసారి ఇప్పటివరకు అలాంటి ఏర్పాట్లు కనిపించకపోవడంతో స్థానికులు ప్రజలు వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు

# నేరాల నిర్మూలనకు సీ సీ కెమెరాలు కీలకం

● బెజ్జంకి ఎస్సై సౌజన్య



**బెజ్జంకి, ఏప్రిల్ 11(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన చిరు వ్యాపారి దేవదాస్ తన దుకాణ సముదాయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతకు ప్రాధాన్యత ఇచ్చారు. ప్రధాన రహదారిపై ఉన్న ఈ దుకాణంలో ఏర్పాటు చేసిన కెమెరాలను గమనించిన బెజ్జంకి ఎస్సై సౌజన్య ఆయనను అభినందించారు.ఈ సందర్భంగా ఎస్సై సౌజన్య మాట్లాడుతూ, బుజ్జిమి గ్రామానికి చెందిన దాసు అనే వ్యక్తి చిన్న కిరణా షాప్ పైనే నాలుగు కెమెరాలు పెట్టుకోవడం జరిగిందని, కెమెరాలు పెట్టుకున్నందుకు గాను దాసుని అభినందించి, దాసును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీర్చుకొని సీసీ కెమెరాలును మీ ఇంటి యొక్క ఆవరణలో ఏర్పాటు చేసుకోవాలని,నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర అత్యంత కీలకమని ఎస్సై సౌజన్య తెలిపారు.ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం” అని పేర్కొంటూ, ప్రజలు తమ భద్రత కోసం తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.భద్రతపై అవగాహన కలిగి వ్యవహరించిన దేవదాస్‌ను ఎస్సై సౌజన్య ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి హెడ్ కానిస్టేబుల్స్ సుధాకర్ రెడ్డి, జబ్బార్లాల్,స్థానికులు పాల్గొన్నారు.

# కోవెల కంట్లగాంధీ జయంతి వేడుకలు జరిగాయి.





**పలాస ప్రజావాణి ప్రతినిధి :**గాంధీ సెంటర్లులోని కోవెల కుంట్లు గాంధీ విగ్రహం వద్ద జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సామాజిక విప్లవ కారుడు ,కుల నిర్మూలనకు బాటలు వేసిన మహాత్మ జ్యోతిరావు పూలే గారి 199వ జయంతిని పురస్కరించుకొని కోవెలకుంట్ల గాంధీ సెంటర్లోని కామ్రేడ్.జి .వి .కొండారెడ్డి స్మారక గ్రంథాలయంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక తరపున ఘనంగా నిర్వహించారు ..ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రెడ్డిపల్లి ఓబయ్య ,, ఏ ఐ ఎఫ్ టి యు ,,అఖిల భారత కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షుడు బాలయ్య గారు ,,పూలే గారి సమాజ సేవ గురించి అప్పటి సమాజంలో ఉన్నటువంటి అవకతవకలను.. వెనుకబాటుతనాన్ని నిర్మూలించడానికి పూలే గారు చేసిన కృషిని వివరించారు.. అలాగే ఆయన ఆయన భార్య సావిత్రిబాయి పూలేని విద్యాధికారాలుగా చేసి అప్పట్లోనే ఒక మహిళ ఉపాధ్యాయురాలుగా తీర్చి దిద్దిన విషయాన్ని కూడా వారు వివరించారు.. ఈ కార్యక్రమానికి పూసల సంఘం నాయకుడు రాముడు ,, ముస్లిం మైనారిటీ నాయకుడు అయూబ్ ఖాన్ ,, బీసీ సంఘం నాయకులు ,,వీఆర్వో గారు,,గ్రంధాలయ పాటకులు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు...

# రాయపోల్ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి



**రాయపోల్ ఏప్రిల్ 11 (ప్రజా వాణి):**భారత రాజ్యాంగ నిర్మాత దేశానికి దిశా నిర్దేశం చూపించిన మార్గదర్శి బాబాసాహెబ్ అంబేద్కర్ ఏప్రిల్ 14 న రాయపోల్ మండల కేంద్రంలో జయంతి ఉత్సవాలను విజయవంతం చేద్దామని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఏప్రిల్ 14 జయంతి రోజున ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపనకు కృషి చేయాలని తెలిపారు. యువత ముందుండి కార్యక్రమాలను విజయవంతం చేయాలని, మండలంలోని అన్ని గ్రామాల దళిత బహుజనలు, ప్రజాసామికవాదులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడం ద్వారా అంబేద్కర్‌కు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, ఉషనగల్ల స్వామి, తుడం నర్సింగరావు, తుడం స్వామి,యూసుఫ్, మల్లేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహానీయులైన మహాత్మా జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 12(మన సమగ్ర ప్రజావాణి): -**మహానీయులైన మహాత్మా జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి సందర్భంగా ఈ రోజు గోపన్‌పల్లి అంగన్‌వాడి పాఠశాల దగ్గర ఉన్న పూలే-అంబేద్కర్ విగ్రహాల వద్ద ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జరుపటి జైపాల్ మరియు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ జగదీష్ గౌడ్,ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లగండ్ల డివిజన్ పల్లపు సురేందర్ నాయకత్వంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ,మహాత్మా జ్యోతరావు పూలే గారు సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి,మహిళల విద్యాభివృద్ధికి చేసిన సేవలను స్మరించుకున్నారు. సమానత్వం,విద్య,సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు,కార్యకర్తలు పూలే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక యువకులు ప్రజలకు ఆయన ఆశయాలను వివరించి, సమాజంలో సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక రాజు నాయక్,హనుమంతు,రాజు ,అనిల్,శ్రీశైలం,నాయకులు,యువత,మహిళలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని మహాత్మా జ్యోతి రావు పూలే గారి ఆశయాలను కొనసాగించడానికి సంకల్పం వ్యక్తం చేశారు.

# డాక్టర్ పైడి అంకయ్య కి అంతర్జాతీయ గౌరవం




**మన ప్రజావాణి చిత్తూరు ఎప్రిల్ 11 :**సమాజ సేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పైడి అంకయ్య కి అంతర్జాతీయ స్థాయి గౌరవం లభించింది. ప్రపంచ బుక్ ఆఫ్ ఎక్స లెన్స్ రికార్డ్ సంస్థ వారు ఆయనకు ప్రతిష్టాత్మకమైన సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స లెన్స్ పురస్కారాన్ని అందజేశారు. డాక్టర్ అంకయ్య సమాజ సేవలో చూపిన అసాధారణ ప్రతిభ, అంకితభావం, నిబద్ధత మరియు ప్రభావవంతమైన సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. ముఖ్యంగా విద్యా రంగం, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పలు సేవా కార్యక్రమాల ద్వారా ఆయన సమాజానికి చేసిన సేవలు విశేషంగా నిలిచాయి. వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ డాక్టర్ పైడి అంకయ్య సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన కృషి ఇప్పటికే జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకోగా, ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందడం విశేషంగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు డాక్టర్ పైడి అంకయ్య కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# కరీంనగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో తన్విక 2.ఓ కలెక్షన్ షో ప్రారంభం

- షో 2 నీ ప్రారంభించిన డాక్టర్ శ్రావణి



**కరీంనగర్,ఏప్రిల్11(ప్రజావాణి):**కరీంనగర్ మలబార్ గోల్డెన్ డైమండ్స్ లో తన్విక రెండవ- ఓ కలెక్షన్ ఆభరణాల ప్రదర్శనను డాక్టర్ శ్రావణి,స్టోర్ డైరెక్టర్ ఫవాజ్, మేనేజ్మెంట్ ట్రైనీ వివేక్,కస్టమర్లచే కలిసి శనివారం ప్రదర్శనని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ మలబార్ అంటేనే నమ్మకం, శ్రేష్టతను అందించే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనలో భాగంగా కస్టమర్ల కోసం ప్రత్యేకంగా అన్ని రకాల వయస్సు గలవారికి అనుగుణంగా గోల్డ్, డైమండ్, ప్రీసియా స్టోన్స్, అన్ కట్ డిజైన్స్ అందుబాటు దరలలో లభిస్తాయని తెలిపారు. అనంతరం మలబార్ స్టోర్ హెడ్ ఫవాజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ యొక్క అక్షయ తృతీయ సందర్భంగా సుమారు10 గ్రాముల బంగారు ఆభరణాలకు అడ్వాన్స్ పెట్టుకొని అక్షయ తృతియ రోజు తీసుకుంటే 5 గ్రాముల సిల్వర్ కాయిన్ ఫ్రీగా వస్తుందని, అలాగే ప్రెసియా, అన్కట్ వెయిట్ -టు వెయిట్ వస్తుందనీ, అలాగే డైమండ్ జ్యువలరీ 30,000 రూపాయల విలువగల ఆభరణాలు కొంటె మూడు గ్రాముల వెండి కాయిన్ ఫ్రీగా వస్తుందని, కస్టమర్లు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని సూచించారు. సందర్భంగా కరీంనగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో ప్రతి ఆభరణాల కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని, బంగారం,రత్నాభరణాలు, అన్ కట్ ఆభరణాల తరుగు ఛార్జిలపై 30శాతం తగ్గింపు ఉందని,అలాగే వజ్రాల విలువపై 30 శాతం వరకు తగ్గింపు ఉందని తెలిపారు. ఈయొక్క ఆఫర్ ఏప్రిల్ 8 నుండి ఏప్రిల్ 20 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టోర్ మేనేజర్ సోహల్, అసిస్టెంట్ మేనేజర్ సిద్ధాంత్,మార్కెటింగ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వెలిగేటి విక్కీ,మార్కెటింగ్ ఇంచార్జ్ శ్రీనివాస్,కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

# కులాన్ని,అంటరానితనాన్ని,పేదరికాన్ని దూరం చేసే శక్తి,ఆయుధం 'చదువు' ఒకటేనని నిరూపించిన వారు జ్యోతిరావు పూలే పూలే

- ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఘనంగా జ్యోతిరావు పూలే గారి 199 వ జయంతి
- విద్య,సమానత్వం కోసం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలని కొనసాగిద్దాం ఎస్ఎఫ్ఐ
- ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కార్యదర్శి అక్బర్
- ఉపాధ్యక్షుడు తేజ





**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 11:**ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ ఆఫీసులో మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ. మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహనీయులలో అగ్ర గన్యులని. మనువాదానికి వ్యతిరేకంగా దేశంలో మహిళలకు కూడా విద్యను అందించాలని,శూద్రులు మరియు పీడిత వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి అపూర్వమని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న కుల వివక్ష,అజ్ఞానం,అన్యాయాలను ఎదుర్కొనేందుకు విద్యే ప్రధాన ఆయుధమని పూలే చూపించిన మార్గం నేటి యువతకి ఆదర్శంగా నిలుస్తుంది. ప్రస్తుత కాలంలో కూడా సమాజంలో అసమానతలు కొనసాగుతున్నాయని,వాటిని నిర్మూలించడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కుల మతాల పేరుతో దేశాభివృద్ధి సాధ్యం కాదని సమాజంలో సామాజిక సమానత్వం పూలే గారి ఆశయాలను అనుసరించి ప్రతి ఒక్కరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్ విడుదల చేయాలి ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ జిల్లా కమిటీ సభ్యులు,రాకేష్,దీపక్,అనిల్ సందీప్,చందు తదితరులు పాల్గొన్నారు.

# నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ రద్దుకై పోరాడుదాము

- పూలే ఆశయ సాధనకై కృషి చేద్దాం..
- ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు .వల్లూరి రాజబాబు




**పలాస ప్రజావాణి ప్రతినిధి :**సామాజిక విప్లవకారుడు, పీడిత వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, ఏఐఎఫ్ టి యు, పి.ఓ.డబ్ల్యు( స్త్రీ విముక్తి) తదితర ప్రజాసంఘాలఆధ్వర్యంలో పెదపూడి మండలం, సహపురం గ్రామం, దళితపేటలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఆయనతోపాటుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు విగ్రహాలకు ప్రజా సంఘాల నాయకులు ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచే అంజిబాబు, అధ్యక్షులు మడికి సత్యం, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి )జిల్లా నాయకులు రెడ్డి దుర్గాదేవి, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు ఎల్లే సత్తిబాబు వల్లూరి సత్తిబాబు లు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ,సావిత్రిబాయి పూలే లు అంటరానితనం, అస్పృశ్యత, శ్రమ దోపిడి వంటి సమస్యల పరిష్కారం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు విద్యను అభ్యసించడం ద్వారానే తమ బ్రతుకులు మారతాయని దళిత, బహుజనులకు, మహిళలకు పాఠశాల నిర్వహించి, విద్యను అందించారన్నారు. జ్యోతిరావు పూలే సహచరిని మాత సావిత్రిబాయి పూలే త్యాగం ఎనలేనిది అని కొనియాడారు. ప్రజలు అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులను నేడు పాలకవర్గాలు కాలరాస్తున్నారని విమర్శించారు. కులాలను, మతాలను అడ్డుపెట్టుకొని దేశసంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారన్నారు. కేంద్రంలోని బి.జె.పి అధికారం చేపట్టినప్పటినుంచి దళితులపై ,మహిళలపై ,ఆదివాసీలపై, దాడులు పెరిగిపోయాయి అన్నారు. దళిత క్రైస్తవుల పై సుప్రీం కోర్టు తీర్పు ను పునః పరిశీలించాలన్నారు. మతం మారినంత మాత్రాన కులం మారిపోదని వివక్షత కొనసాగుతూనే ఉందని అన్నారు. ఈ తీర్పు వల్ల దళితులకు రక్షణ లేకుండా పోతుంది అన్నారు. అధిక ధరలు నిరుద్యోగం వంటి సమస్యలు పెరిగి పోయాయి అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా సామ్రాజ్య వాది ట్రంప్ వద్ద మోకరిల్లి దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టారన్నారు. సామ్రాజ్యవాద దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా, అసమానతలు లేని సమాజం కోసం, కుల రహిత సమాజం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ప్రజలు కులాలకు, మతాలకు అతీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వల్లూరి సత్య ఆనందం, ముప్పిడి లక్ష్మి, మరియమ్మ, బాబుజి, వీర్రాజు, దుర్గయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మూల మలుపులు

- గరిడేపల్లి- కల్మల్ చెరువు రోడ్డు వెళ్లే ప్రధాన రహదారి నుండి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ వరకు నిరంతరం ప్రమాదాలు..
- ఈ రోడ్డు నుండే హైస్కూల్ కు నిరంతరం భయం భయంగా వెళ్తున్న విద్యార్థులు..
- పట్టించుకోని ఆర్ అండ్ బి పోలీసు యంత్రాంగం..





**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 11** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రం నుండి కల్మల్ చెరువు వెళ్ళు ప్రధాన రహదారిపై ప్రమాదకర మూలమలుపులు ప్రజల ప్రాణాలను హరిస్తున్నాయి. ఈ రహదారిపై ఒక కిలోమీటరు వ్యవధిలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ వరకు మూడు ప్రమాదకర మూలమలుపులు ఉండడంతో వాహనదారులు ప్రతిరోజు ఆందోళనకర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. శనివారం రోజు బక్క మంతుల గూడెం నుండి వడ్ల లోడుతో బొత్తలపాలెం వెళ్లడానికి వస్తున్న ట్రాక్టర్ కల్మల్ చెరువు రోడ్డు లోని ప్రైమరీ స్కూల్ వద్దనున్న మూలమలుపులో బైక్ రావడంతో దానిని తప్పించబోయి మూలమలుపులో వడ్ల లోడుతో వస్తున్న ట్రాక్టర్ పల్టీ కొట్టడం జరిగింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం లేకపోయినప్పటికీ ట్రాక్టర్ లో ఉన్న వడ్లు నేల పాలు కావడంతో ఆ రైతు ఆరుకాలం పండించిన వడ్లు నేలపాలు కావడంతో ఆవేదన చెందడం జరిగింది. ఈ ప్రాంతాలలో గతంలోనూ అనేక ప్రమాదాలు జరిగాయి. ప్రజలు వాహనదారులు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన రోడ్డు నిర్మించిన ఆర్ అండ్ బి అధికారులు వాహన చలానా నియంత్రణ బాధ్యత వహించే పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకర మూలమలుపులో హెచ్చరిక బోర్డులు లేకపోవడం వేగ నియంత్రణ కోసం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలకు కారణం అవుతుందన్నారు. ప్రమాద మూలమలుపులో స్పష్టమైన హెచ్చరిక బోర్డులు వేగ నియంత్రణ ఏర్పాట్లు చేపట్టాలని వాహనదారులు స్థానికులు అధికారులను కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు పేర్కొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# కాలభైరవ శక్తి పీఠం విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ప్రభుత్వ విప్...


**● వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11:**యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో శ్రీ కాశి కాలభైరవ సర్వ శక్తి పీఠం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శనివారం రోజు గ్రామ సమీపంలో భక్తి భావం ప్రశాంతమైన వాతావరణం లో శ్రీ కాశీ కాలభైరవ శక్తిపీఠం నిర్మాణం గావించిన సత్యనారాయణ శర్మ దంపతులు కాలభైరవ మూర్తి యంత్ర ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్ , అలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ ఏకంగా కాశి అన్నపూర్ణ విశ్వేశ్వర కాలభైరవ స్వామిని ఇక్కడ ప్రతిష్ఠ చేయడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న పుణ్యమన్నారు. అనంతరం గుండాల మండలం కేంద్రంలో పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని సరైన ధరకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని చెప్పారు. కనీస మద్దతు ధర 'ఎంఎస్పి' ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయడం ద్వారా రైతులకు న్యాయం జరుగు తుందని తెలిపారు. మధ్య వర్తులు లేకుండా నేరుగా రైతుల నుంచే ధాన్యం సేకరించే విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.అలాగే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో తాగునీరు , తూకం యంత్రాలు , గన్నీ సంచులు , రవాణా సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా , తేమ శాతం సరైన స్థాయిలో ఉంచి తీసుకురావాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరితగతిన జమా అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు , అధికారులు రైతులు పాల్గొన్నారు.





# నా టెన్త్ మేము పోయినది దొరికిన వాళ్ళు ఇవ్వగలరు

**( గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 11):**సూర్యాపేట జిల్లా గడ్డపల్లి మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన బరిగెల శంకరయ్య కుమారుడైన బరిగెల విజయ్ కుమార్ అను వ్యక్తి ఏప్రిల్ 6 నాడు తన టెన్త్ ఒరిజినల్ మెమో తీసుకొని గరిడేపల్లి మండల హెడ్ క్వార్టర్ కి జిరాక్స్లు తీసుకునేందుకు వెళు తుండగా మార్గమధ్యలో తన పదో తరగతి మెమో మిస్సయిందని అట్టి మేమో దొరికిన వారు 9133448876 అను ఫోన్ నెంబర్ కు తెలియజేసి ఇవ్వాలని అట్టి మేమో దొరికి ఇచ్చిన వారికి తగిన ప్రోత్సాహం ఇవ్వబడుతుందని బరిగెల విజయ్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# బుడార్సింగి కు బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే శిరీష

**● మారుమూల గ్రామాల ప్రజలకు మేలు చేసేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే..**

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస నియోజక వర్గంలో నీ మందస మండలం బుడార్సింగి పంచాయతీ పాతకోట గ్రామానికి కొత్త బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే గౌతు శిరీష,మందస మండలంలోని ఓ మారుమూల గ్రామంలో ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న బస్సు సౌకర్యం ఎట్టకేలకు అందుబాటులోకి వచ్చింది. పలాస నియోజకవర్గం మందస మండలం పాత కోట గ్రామానికి పలాస శాసన సభ్యులు శ్రీమతి గౌతు శిరీష శనివారము ఆ గ్రామానికి కొత్తగా మంజూరైన బస్సు సర్వీసును జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో, విద్యార్థులు, రైతులు, మరియు అత్యవసర పనులపై మండల కేంద్రానికి వెళ్ళే ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్థానికులు ఇటీవలే ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యపై తక్షణమే స్పందించిన ఆమె, రవాణా శాఖ అధికారులతో మాట్లాడి, అతి తక్కువ సమయంలో గ్రామానికి కొత్త బస్సును మంజూరు చేయించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీమతి గౌతు శిరీష మాట్లాడుతూ, "ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఈ రోజు ఈ గ్రామానికి బస్సును తీసుకురావడం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రతి గ్రామానికి ప్రభుత్వ ఫలాలను అందించడమే మా కర్తవ్యం. ఇకపై ఈ గ్రామ ప్రజలు రవాణా కష్టాలు లేకుండా తమ పనులను సులభంగా చేసుకోగలుగుతారు," అని అన్నారు.తమ చిరకాల స్వప్నాన్ని నెరవేర్చిన ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీషకు, మరియు కూటమి ప్రభుత్వానికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ముఖ్య నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.





# ఘనంగా జ్యోతిబా పూలే జయంతి

**నస్రుల్లాబాద్ ఏప్రిల్ 11 (ప్రజావాణి)**
నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో గిరిజన గురుకుల బాలుర పాఠశాల పాఠశాలలో మహాత్మ జ్యోతి బా పులే జయంతిని శనివారము గిరిజన గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. గిరిజన గురుకుల బాలుర పాఠశాల నస్రుల్లాబాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జ్యోతిబా పులే చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రిన్సిపల్ విస్లావత్ మాధవరావు. ఈ కార్యక్రమం ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. సమ సమాజ నిర్మాణంలో పులి కిలక పాత్ర . పోషించన్నారు. పురుష, సమానత్వం కోసం జీవితం ఆదర్శమని. స్ఫూర్తి కథాయికమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవరావు, ఉపాధ్యాయులు బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి పొంగులేటిని కలిసిన అశ్వాపురం కాంగ్రెస్ నాయకులు



**మన ప్రజావాణి/అశ్వాపురం/ ఏప్రిల్ 11:**అశ్వాపురం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఖమ్మంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.అలాగే మండల పరిధిలో నెలకొన్న పలు సమస్యలను మంత్రికి వివరించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకమల్ల కొండలరావు, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్, ఆనందపురం యువజన నాయకుడు కాకా సందీప్, పోడియం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల కోసం నిత్యము అందుబాటులో ఉంటా..

**● సమస్యలతో బాధ పడుతున్న వారికి అండగా ఉంటాను..**
**● పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస నియోజకవర్గంలోనీ ప్రజల నుండి ప్రజా సమస్యలు తెలుసుకోనేందుకు పలాస ఎమ్మెల్యే కార్యాలయం వద్ద గ్రీవెన్స్ నిర్వహించిన పలాస శాసన సభ్యులు శ్రీమతి గౌతు శిరీష నిర్వహించారు . పలాస నియోజకవర్గం, మందస, పలాస మున్సిపాలిటీ, వజ్రపు కొత్తూరు మండలం ప్రజలు ప్రజా సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే గారు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు "ప్రజా దర్బార్" నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలు పార్టీలకు అతీతంగా పార్టీ రహితముగా "ప్రజా దర్బార్" నిర్వహించడం పట్ల ప్రజల నుండి హర్షాది రేఖలు వచ్చాయి.ఈ తరుణంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యే శిరీష కృషి పట్ల పలువురు అభినందించారు. ముఖ్యంగా మండలం నుండి 42 ఫిర్యాదులు రాగా ఆ పిర్యాదులు భూ వివాదాలు,రెవెన్యూ, రేషన్ డిపోతోపాటు రహదారుల సమస్యలు,విద్యుత్ కోతలు,తాగునీటి సమస్యలు,ప్రధాన సమస్యలే ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి. దీనితోపాటు రేషన్ కార్డులు కావాలని పింఛనులు కావాలని,ఇల్లు స్థలాలు కావాలని, గృహ నిర్మాణాలు చేపట్టాలని,వృద్ధులు వికలాంగులు,వితంతువులు వ్యక్తిగత ఫిర్యాదులు కూడా వచ్చాయి. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులతో ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడి ఈ సమస్యలు త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి పాలనలో భాగముగా టీడీపీ,బిజెపి,జనసేన, ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగినది.





# బైక్ అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు





**చెన్నారావుపేట ఏప్రిల్ 11 ప్రజావాణి :**మండల కేంద్రంలోని ఖాదర్ పేట టర్నింగ్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బాపునగర్ మాజీ సర్పంచ్ బాదావత్ మేఘ్య అల్లుడు బానోత్ కిషోర్ పస్రా నుండి తన రాయల్ ఎన్ఫీల్డ్ వాహనంపై మండల కేంద్రం మీదుగా బాపునగర్ వెళ్తున్నారు.ఈ క్రమంలో ఖాదర్ పేట మలుపు వద్దకు రాగానే బైక్ అదుపుతప్పి సమీపంలో ఉన్న మోరీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కిషోర్ కింద పడిపోవడంతో అతని కాలు విరిగింది బలమైన గాయాలయ్యాయి.కిషోర్ మద్యం మత్తులో ఉన్నట్లు సమాచారం.దానితో పాటు, మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు పేర్కొన్నారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 సిబ్బందికి సమాచారం అందించి, క్షతగాత్రుడిని మెరుగైన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# చాణక్య డిగ్రీ కళాశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలు

**● మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ దిలీప్**
**● బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బేట రవీందర్**

**జమ్మికుంట ఏప్రిల్ 11 (ప్రజావాణి):**జమ్మికుంట లోని చాణక్య డిగ్రీ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు 199 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి చైర్మన్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల రాజకీయ చైతన్యము కలిగించారని ఆయన చేసిన సేవలను కొనియాడినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బేట రవీందర్ మాట్లాడుతూ మహాత్మారావు పూలే బడుగుల ఆశాజ్యోతి సామాజిక సంఘసంస్కరణల స్ఫూర్తి ప్రదాత మహిళ విద్య అభివృద్ధికి విశేష కృషిచేసి దేశవ్యాప్తంగా అనేక విద్యాసంస్థలను నెలకొల్పి పేద ప్రజనికి విద్యను అందించిన గొప్ప సామాజిక స్పృహ ఉన్న గొప్ప దార్శనికతల వ్యక్తి అని కొనియాడినారు ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డివిజన్ బీసీ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ బండి ప్రభాకర్, 28వ వార్డ్ కౌన్సిలర్ ఒగ్గు రమేష్, కళాశాల డైరెక్టర్ శివ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు నాగరాజు పురుషోత్త మూర్తి,బీసీ సంఘాల నాయకులు కే కిరణ్, శ్రీకాంత్, దర్మల శంకర్ చందు వరం గంటి సదానందం బూరుగుపల్లి రామ్ మల్లికార్జున్ కైలాసకోటి సాగర్, శ్రీనివాస్, బి శ్రీకాంత్, బి. సారయ్య, కళాశాల ప్రిన్సిపల్ వి వంశీకృష్ణ అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# షాబాద్ లో ఘనంగా మహాత్మా జ్యోతి రావ్ పూలే 199వ జయంతి వేడుకలు




**షాబాద్//, ఏప్రిల్ ( ప్రజావాణి):**షాబాద్ మండల కేంద్రంలో బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతి రావ్ పూలే 199 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుండాల అశోక్, వెంకటేశ్ యాదవ్, తమ్మలి రవీందర్, జడల రాజేందర్ గౌడ్, రాపోలు నర్సింలు,రాము పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో బలహీన వర్గాల అభివృద్ధి కి మూలం విద్య వ్యాప్తి అని గ్రహించిన మహా నాయకుడని,అణగారిన వర్గాల, మహిళా అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిన నాయకుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కమ్మరి శ్రీను, రమేష్ యాదవ్, ధర్పల్లి రవి, రామచంద్రయ్య, కూర వెంకటయ్య,మాస యాదయ్య, లింగం గౌడ్ చాకలి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ గాదె బాల్ రెడ్డి గారికి ఘన నివాళి

● గ్రామాభివృద్ధిలో ఆయన సేవలు చిరస్మరణీయం : మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్



**మన ప్రజావాణి ప్రతినిధి, చిగురుమామిడి:** ఆంధ్రప్రభ రిపోర్టర్ గాదె రఘునాథ రెడ్డి గారి పితృమూర్తి, స్వర్గీయ గాదె బాల్ రెడ్డి గారి పెద్ద ఖర్మ కార్యక్రమం శనివారం రోజున చిగురుమామిడి మండలం అరకలపల్లె గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్‌తో పాటు స్థానిక నాయకులు హాజరై బాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాల్ రెడ్డి గారు నిరంతరం గ్రామాభివృద్ధి కోసం తపించేవారని కొనియాడారు. ఆయన మరణం ఆ కుటుంబానికే కాకుండా గ్రామానికే తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. నిస్వార్థంగా ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కానుగంటి సత్యనారాయణ రెడ్డి, తోట సతీష్, సుదగోని శ్రీనివాస్, అందె పుల్లయ్య, ముద్రవేణి కుమారస్వామి, అనువోజు బాలకృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన గుమస్తాల సంఘం సభ్యులు




**మన ప్రజావాణి పినపాక నియోజకవర్గం ఏప్రిల్ 11 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రభావంతో పినపాక నియోజకవర్గంలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు కొనసాగు తున్నాయి. శనివారం మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో 'మణుగూరు కాలరీస్ కోల్ ట్రాన్స్‌పోర్ట్ గుమస్తాల సంఘం'కు చెందిన 20 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని సూచించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యం కల్పిస్తూ ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గుమస్తాల సంఘం సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్న తీరు తమను ఆకట్టుకుందని, ఆయన నాయకత్వంలో పని చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, ఎస్. గణేష్ రెడ్డి, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, 12 టైర్ యూనియన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



**మంథని. మన ప్రజావాణి.** మంథని పట్టణంలో ఈరోజు ప్రియతమ నాయకులు రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సంబంధించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ఆయిల్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మంతని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కు దుదల వెంకన్న ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్ కౌన్సిలర్ స్రవంతి రమేష్ బాబు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ దుబ్బపల్లి సర్పంచ్ కృష్ణవేణి నరేష్ రావు సిరిపురం ఉపసర్పంచ్ ఇసశీపల్లి లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముడి పెల్లి సురేష్ కాంగ్రెస్‌పార్టీ ఉమ్మడి గ్రామపంచాయతీ సీనియర్ నాయకులు కుడదుల రవి అ క్క పాక సంపత్ గుమ్మడి రాజయ్య లు పాల్గొన్నారు

# చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ సంధ్య బానేష్



**గుంజపడుగు. మన ప్రజావాణి.** మంథని మండలం గుంజపడుగు బస్టాండ్ ఆవరణలో గ్రామస్తుల మరియు ప్రయాణికుల సౌకర్యార్థం గుంజపడుగు గ్రామ సర్పంచ్ సంధ్య భానేష్ గారు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు సర్పంచ్ మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉండటం వలన ఎవరు ఇబ్బంది పడకుండా ఉండాలని చలివేంద్రం ఏర్పాటు చేశామని దీనివలన గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే ప్రయాణికులకు ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దేవలక్ష్మి దొడ్డిపట్ల శంకర్ బండి ఓదెలు తదితరులు పాల్గొన్నారు

# చెన్నూరు పట్టణ బూత్ కమిటీ దరఖాస్తుల స్వీకరణ

● ముఖ్యఅతిథిగా డిసిసి జనరల్ సెక్రెటరీ పుల్లూరి లక్ష్మణ



**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్11:** చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు వివేక్ వెంకట స్వామి. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు చెన్నూర్ పట్టణ, మండల బూత్ కమిటీ కి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణను చెన్నూర్ బూత్ కమిటీ చెన్నూర్ బ్లాక్ ఇంచార్జి, డీసీసీ జనరల్ సెక్రటరీ పుల్లూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. వారితోపాటు డీసీసీ సెక్రటరీ కొండు వెంకటేష్, భూక్యా లక్ష్మణ్ నాయక్ లు పాల్గొన్నారు. బూత్ కమిటీ సభ్యుల దరఖాస్తులను పూర్తి చేసి కమిటీకి అందజేయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చెన్నూర్ మండల అధ్యక్షులు బాప గౌడ్,బొడ్డు రాకేష్,మెరుగు చైతన్య,పాతర్ల నాగరాజు, ఖలీల్,పెండ్యాల శ్రీకాంత్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహుడి దేవస్థానంలో అవినీతి...?

● ప్రసాద తయారీ కేంద్రంలో దొంగలుగా మారిన ఆలయ సిబ్బంది..!

● యాదగిరిగుట్ట దేవస్థానం పై మన ప్రజావాణి ప్రతినిధి ప్రత్యేక ఫోకస్...





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11:** తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ప్రసాదం పేరుతో జరుగుతున్న అక్రమాలు ఇప్పుడు పెద్ద దుమారం రేపుతున్నాయి. భక్తులు భక్తి శ్రద్ధలతో సమర్పించే జీడిపప్పు , బాదం , నెయ్యి వంటి విలువైన సరుకులు స్వామివారికి నైవేద్యంగా చేరకుండా మధ్యలోనే మాయమవుతున్నాయని ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. భక్తుడు సమర్పించిన కానుకలతో ప్రసాదం తయారు చేయాల్సింది పోయి , కొంత మంది సిబ్బంది వాటిని వ్యక్తిగతంగా వినియోగిస్తున్నారన్న విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. ప్రసాదాల తయారీ కేంద్రంలో నిల్వల లెక్కలు , రికార్డులకు మధ్య భారీ వ్యత్యాసం ఉండడంతో పెద్ద ఎత్తున స్కామ్ జరుగుతుందన్న అనుమానాలు బల పడుతున్నాయి. అవుట్ సోర్సింగ్ సిబ్బంది చేతి వాటానికి కొంతమంది అధికారుల మౌనం తోడవడం తో స్వామివారి సంపద దొడ్డిదారిలో ఇళ్లకు చేరుతున్నట్లు సమాచారం. ఇలాంటి ఘటనలు కొత్తవేవి కావు. గతంలో ప్రసాదాల తయారీలో వాడే చింతపండు బస్తాలు మాయం కావడం కలకలం రేపగా , ఇప్పుడు లడ్డులకు వాడే బాదం , కాజు , వంటి ఖరీదైన సరుకులు కూడా అదృశ్యం అవుతున్నాయి. తాజాగా ప్రసాదాల తయారీ కేంద్రంలో మెటీరియల్ దొంగిలిస్తూ సిబ్బంది మీడియాకు పట్టు పడడం మరింత సంచలనంగా మారింది. అంతేకాదు , ఆ సరుకులతో పకోడీలు తయారు చేసుకొని అక్కడికక్కడే తినడంతో భక్తులను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తుంది. మిగిలిన సరుకులను ప్యాకెట్లలో నింపి బయటకు తీసుకెళ్లే సమయంలో అడ్డంగా పట్టుబడ్డారు. దేవస్థాన గోదాంలో ప్రస్తుతం అక్రమాలకు నిలయంగా మారినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రసాదాల తయారీ కోసం కొనుగోలు చేసే బియ్యం , నూనె , జీడిపప్పు , బాదం వంటి సరుకులు గోదాములకు చేరినప్పటి నుంచి మాయ మవుతున్నాయన్న అను మానాలు వ్యక్త మవుతున్నాయి. కాగితాల్లో ఉన్న లెక్కలు వాస్తవ నిల్వల మధ్య భారీ తేడాలు కని పిస్తున్నాయి. స్టాక్ రిజిస్టర్ లను సక్రమంగా తనిఖీ చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా ప్రదర్శించడం ఈ అక్రమాలకు మరింత దారి తీస్తుంది. ఈ వ్యవహారంలో అవుట్సోర్సింగ్ సిబ్బంది పాత్ర ఉన్నప్పటికీ ఉన్నతాధికారుల అండ లేకుండా ఇంత పెద్ద స్థాయిలో అక్రమాలు జరగడం అసాధ్యం అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. గోదాముల వద్ద సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ వాటి ఫుటేజీలని సమీక్షించే వ్యవస్థ లేకపోవడం గతంలో జరిగిన ఘటనలపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వలన అక్రమార్కులలో భయం తగ్గిపోయింది. స్వామివారికి మహా నైవేద్యంగా సమర్పించాల్సిన సరుకులను దొంగలించడం కేవలం అపచారం మాత్రమే కాదు.. తీవ్రమైన నేరమని భక్తులు మండిపడుతున్నారు. వేల కోట్లతో అభివృద్ధి చేసిన ఈ పవిత్ర క్షేత్రంలో ఇలాంటి ఘటనలు ఆలయ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దేవస్థాన ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి గోదాములలో సమగ్ర తనిఖీలు చేపట్టాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రసాదం తయారీ విభాగంలో పారదర్శకత కోసం డిజిటల్ స్టాక్ మేనేజ్మెంట్ వ్యవస్థను అమలు చేయాల్సిన అవసరం ఉందని స్థానిక ప్రజలు భక్తులు సూచిస్తున్నారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో భక్తిరసపూర్ణంగా మహా అన్నదాన కార్యక్రమం

● సేవే పరమో ధర్మఃకు నిదర్శనం







**జమ్మికుంట ఏప్రిల్ 11 (ప్రజావాణి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఆబాది ప్రాంతంలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రతి శనివారం నిర్వహించే మహా అన్నదాన కార్యక్రమం భక్తి, సేవా భావాలకు ప్రతీకగా మరొకసారి ఘనంగా జరిగింది. భక్తుల సందడి ఆధ్యాత్మిక వాతావరణం మధ్య ఈ కార్యక్రమం విశేషంగా కొనసాగింది ఈ వారపు అన్నదాన కార్యక్రమానికి మూదం మధులత దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని దాతలుగా ముందుకు రావడం విశేషంగా నిలిచింది. తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన వారు స్వామివారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేయడం ద్వారా తమ సేవా భావాన్నిచాటుకున్నారు దేవాలయం పరిసరాలు ఉదయం నుంచే భక్తులతో కళకళలాడగా స్వామివారి సన్నిధిలో నిర్వహించిన పూజలు, మంత్రోచ్చారణలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత మధురంగా మార్చాయి అనంతరం జరిగిన అన్నదానంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరికీ సమానంగా అన్నప్రసాదం అందించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలిచిందిదేవాలయ నిర్వాహకులు మాట్లాడుతూ, అన్నదానం అనేది హిందూ సాంప్రదాయంలో అత్యున్నతమైన దానంగా పరిగణించబడుతుందని తెలిపారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ద్వారా మనిషి తన జీవితానికి అర్థాన్ని తీసుకువస్తాడని, అలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారుఈ సందర్భంగా ఆలయ పూజారి మహేష్ వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి దాతలైన మధులత దంపతులకు ఆశీర్వచనాలు అందించారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి కరుణాకటాక్షాలు ఎల్లవేళలా వారి కుటుంబంపై ఉండాలని ప్రార్థించారుఅలాగే స్థానిక ప్రముఖులు ఆకుల మహేందర్, సామల ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా యువతలో సేవాభావాన్ని పెంచుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ శక్తి మేరకు అన్నదానంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సమాజానికి ఒక మంచి సందేశం చేరుతోందని, ధర్మం, దానం, సేవ అనే విలువలను ప్రజల్లో మరింత బలంగా నాటుతున్నదని భక్తులు అభిప్రాయపడ్డారు. ప్రతివారం నిర్వహించే ఈ కార్యక్రమం జమ్మికుంట ప్రాంతంలో ఒక ఆధ్యాత్మిక సంప్రదాయంగా మారిపోయిందని తెలిపారు కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు యువకులు భక్తులు పెద్దసంఖ్యలోపాల్గొన్నారు అన్నదానం అనంతరం భక్తులు స్వామివారి ఆశీస్సులు తీసుకుని సంతృప్తితోవెళ్లిపోయారుముగింపులో దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఈ అన్నదాన కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించేందుకు సంకల్పబద్ధంగా ఉన్నామని తెలిపారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొనే దాతల సంఖ్య పెరుగుతుండటం ఆనందదాయకమని పేర్కొన్నారు.

# ప్రొ:స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలి

■ మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలి

■ తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి

■ తెలంగాణ రైతు సంఘం మండల నాలుగో మహాసభ కాయిత లింగారెడ్డి అధ్యక్షతన




**జమ్మికుంట ఏప్రిల్ 11 (ప్రజావాణి):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ కార్పొరేట్లకు, బహుళ జాతి సంస్థలకు ఉపయోగపడే చట్టాలు తెస్తుందని, ప్రొఫెసర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేమారెడ్డి రాజిరెడ్డి డిమాండ్ చేశారుశనివారం రోజున స్థానిక ఒక ప్రైవేటు విద్యాసంస్థలో తెలంగాణ రైతు సంఘం మండల నాలుగో మహాసభ కాయిత లింగారెడ్డి అధ్యక్షతన జరిగిందిమహాసభకు హాజరై రాజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కరోనాకాలంలో రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలు తెచ్చిందని, రైతాంగ ఐక్య ఉద్యమ పోరాటాలతో ఆ చట్టాలను రద్దు చేశారని గుర్తు చేశారుకొత్తగా విద్యుత్తు సంస్కరణ చట్టంవిత్తన చట్టం తెచ్చారని ఈ రెండు చట్టాలు పూర్తిగా రైతు వ్యతిరేకమైనవి అన్నారు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ తక్షణమే పరిష్కరించాలని, మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారుఆరుగాలం కష్టించి అనేక వ్యయ ప్రయాసలు కోర్చి పంటలు పండించిన రైతులకు గిట్టుబాటు ధర దొరకడం లేదన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగే రైతు సంఘం జిల్లా 9వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో శీలం అశోక్, బాసిర సంపత్ రావు, కడిపికొండ రామ్ రెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్, రామారావు, సంజీవరెడ్డి, కిరణ్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలవికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

● బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన

● మహిళా సభ్యురాలు కందికట్ల పద్మ







**జమ్మికుంట ఏప్రిల్ 11 (ప్రజావాణి):** జమ్మికుంట పురపాలక సంఘం పరిధిలోని ధర్మారం బాలవికాస మహిళా సభ్యురాలు కందికట్ల పద్మ చలివేంద్రాన్ని శనివారం రోజున ప్రారంభించారు. బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడానికి పద్మ ముందుకు రావడం అభినందనీయమైనదని ఆమె కొనియాడారు. ప్రతి ఏటా వేసవి ప్రారంభానికి ముందు బాల వికాస ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఈ సంవత్సరం బాలవికాస కార్యక్రమాలను కొనసాగిస్తున్న ఏరియాలలో 136 గ్రామాలలో ఈ చలివేంద్రాలను ప్రారంభిస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి దాతలు విరివిగా ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా దాత కందికట్ల పద్మ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాను. ఇలా చేయడం నాకు చాలా సంతోషంగా మరియు బాటసారిల యొక్క దాహం తీర్చడం నాకు ఒక వరం లాగా అనిపిస్తుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఒకటవ వార్డు కౌన్సిలర్ పోలు దివ్య మాట్లాడుతూ ఈ వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం అని బాటసారుల దాహార్తి తీర్చడానికి ఇదొక గొప్ప కార్యక్రమమని, పద్మలాంటి వాళ్లు ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్లు కె సుమలత, ఏ స్వాతి, ఆసియా, బాలవికాస సభ్యులు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అభిషేక్ శర్మ రికార్డు

## కేవలం 18 బంతుల్లో హాఫ్ సెంచరీ

**చండీఘర్,ఏప్రిల్11:** ఐపీఎల్ 2026లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్ జట్లు తలపడతున్నాయి. ఎస్ఆర్‌హెచ్ పవర్ హిట్టర్, అభిమానుల 'పులి' అభిషేక్ శర్మ వీర విధ్వంసం చేశాడు. పంజాబ్ బౌలర్లపై సిక్సర్లు, బౌండరీలతో విరుచుపడి కేవలం 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదేశాడు. తన బ్యాటింగ్ పార్ట్‌నర్ ట్రావిస్ హెడ్(38)తో కలిసి తొలి వికెట్‌కు ఏకంగా 120 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ క్రమంలో ఫాస్టెస్ట్ ఫిఫ్టీల్లో అభిషేక్ శర్మ అరుదైన రికార్డును నమోదు చేశాడు.పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో ఐదో ఓవర్లో విజయ్ కుమార్ వైశాఖ్ వేసిన నాలుగో బంతికి భారీ సిక్సర్ బాది అభిషేక్ అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. దీంతో ఐపీఎల్ టోర్నీలో 20 కన్నా తక్కువ బంతుల్లో అత్యధిక సార్లు హాఫ్ సెంచరీ చేసిన తొలి క్రికెటర్‌గా అరుదైన గుర్తింపు సాధించాడు.

గత ఐపీఎల్ సీజన్లలో అభిషేక్ ఇప్పటికే నాలుగుసార్లు వేగవంతమైన హాఫ్ సెంచరీలు బాదాడు. ఈ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ జాబితాలో అభిషేక్ శర్మ తర్వాత నికోలస్ పూరన్ నిలిచాడు. ఐపీఎల్‌లో నాలుగుసార్లు 20 కంటే తక్కువ బంతుల్లో పూరన్ హాఫ్ సెంచరీలు సాధించాడు.

జేక్ ఫ్రేజర్, ట్రావిస్ హెడ్, వైభవ్ సూర్యవంశీ మూడుసార్లు 20 బంతుల్లోపే హాఫ్ సెంచరీ చేశారు. ఇక ఐపీఎల్ చరిత్రలోనే వేగవంతమైన అర్ధ శతకం రాజస్థాన్ ఓపెనర్ యశస్వి జైశ్వాల్ పేరు మీద ఉంది. 2023లో అతడు కోల్‌కతాపై కేవలం 13 బంతుల్లోనే 50 పరుగులు పూర్తి చేసిన విషయం తెలిసిందే.




# మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన సంజూ


## - శతకంతో చెలరేగిన శాంసన్

**చెన్నై,ఏప్రిల్11:**పొట్టి ప్రపంచకప్ హీరో సంజూ శాంసన్ మళ్లీ ఫామ్ అందుకున్నాడు. ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో వరసగా మూడు మ్యాచుల్లో విఫలమైన సంజూ.. చెపాక్‌లో చెలరేగిపోయాడు. చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులను సంబురాల్లో ముంచెత్తుతూ ఈ ఎడిషన్‌లో తొలి శతకం కొట్టేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న సంజూ ముకేశ్ ఓవర్లో సింగిల్‌తో 26 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. పసుపు జెర్సీతో అతడికిదే మొదటి యాభై కావడంతో.. మనసు తేలికైనట్టుగా కనిపించాడు శాంసన్. కలల జట్టైన చెన్నై సూపర్ కింగ్స్ తరఫున దుమ్మురేపాలనుకున్న సంజూ శాంసన్ ఎట్టకేలకు బ్యాట్ ఝులిపించాడు. ఐపీఎల్‌లో తొలిసారి సీఎస్కేకు ఆడుతూ.. మూడు మ్యాచుల్లో నిరాశపరిచిన సంజూ శనివారం తన తడాఖా చూపించాడు. వరల్డ్‌కప్ ఫామ్‌ను అందుకుంటూ బౌండరీలతో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ల భరతం పట్టాడు.

# వైభవ్ ఆటకు అంతా ఫిదా కావాల్సిందే

**న్యూఢిల్లీ,ఏప్రిల్11:**గతేడాది ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ ఆట చూశాక.. ఏదో గాలివాటం ప్రదర్శన అంటూ కొట్టిపడేసినవారూ లేకపోలేదు. కానీ దేశవాళీతోపాటు అండర్-19 ఎమర్జింగ్ ఆసియా కప్‌లో వైభవ్ ప్రదర్శన అద్భుతమనే చెప్పాలి. సరేలే.. అక్కడున్నవారంతా వైభవ్ మాదిరిగా పిల్లలే కదా అని కామెంట్లూ వచ్చాయి. ఎప్పుడైతే ఐపీఎల్ 2026 సీజన్‌లో అడుగుపెట్టాడో.. ఇక్కడ చూపించమనండి అతడి సత్తా ఏంటో అని సోషల్ మీడియాలో సవాళ్లు విసిరారు. ఇప్పటికి రాజస్థాన్ నాలుగు మ్యాచులు ఆడింది. అన్నింటా విజయం సాధించింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో పరుగుల జోరు మొదలుపెట్టిన వైభవ్.. మ్యాట్ హెన్రీ వంటి అగ్రశ్రేణి బౌలర్‌పై ఆధిపత్యం ప్రదర్శించాడు. ఇక గుజరాత్‌తో అయితే సిరాజ్, రబాడ, ప్రసిద్ధ్‌కృష్ణనూ వదల్లేదు. వీరంతా ఒకెత్తు అయితే.. ముంబయితో మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా వేసిన తొలి బంతినే సిక్స్‌గా మలిచాడు వైభవ్. అరే.. బాబూ వాళ్లేమీ గల్లీ బౌలర్లు కాదు.. ప్రపంచంలోనే టాప్ బౌలర్లు.. అలాంటివారికి కాస్త రెస్పెక్ట్ ఇవ్వు అనే ఫ్యాన్స్‌కు తన బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చాడు ఈ 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ. ఇక జోష్ హేజిల్ వుడ్, భువనేశ్వర్ కుమార్ సంగతి సరేసరి. వారికీ చుక్కలు చూపించాడు. ఈ సీజన్‌లో 266 స్ట్రైక్‌రేట్‌తో నాలుగు మ్యాచుల్లో 200 పరుగులు రాబట్టాడు.



# సన్‌రైజర్స్ ఖాతాలో మరో ఓటమి

**చండీఘర్,ఏప్రిల్11:**ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు రెండో ఓటమి ఎదురైంది. బ్యాటర్లు మెరిసినా.. బౌలర్ల వైఫల్యం హైదరాబాద్ జట్టును ముంచింది. ముల్లన్‌పూర్‌లో ఆరెంజ్ ఆర్మీ నిర్దేశిరచిన 220 పరుగలు ఛేదనలో పంజాబ్ కింగ్స్ ఓపెనర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. పోటా పోటీగా బౌండరీలు బాదిన ప్రియాన్ష్ ఆర్య(57), ప్రభ్‌సిమ్రన్ సింగ్(51) లక్ష్యాన్ని కరిగించగా.. శివాంగ్ కుమార్(3-33) వరుస వికెట్లతో ఆశలు రేపాడు. కానీ, నేనున్నాగా అంటూ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో విరుచుకుపడిన శ్రేయాస్ అయ్యర్(69 నాటౌట్) మరో ఓవర్ ఉండగానే పంజాబ్‌ను గెలిపించాడు. భారీ స్కోర్ కొట్టినా సరే పసలేని బౌలింగ్ కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ వరసగా రెండో ఓటమి మూటగట్టుకుంది. ముల్లన్‌పూర్‌లో అభిషేక్ శర్మ(74 28 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సర్లు) విధ్వంసంతో పంజాబ్ కింగ్స్‌కు 220 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశిరచిన ఆరెంజ్ ఆర్మీ.. పవర్ ప్లేలోనే దండిగా రన్స్ ఇచ్చుకుంది.

# ఆసియన్ బ్యాడ్మింటన్‌లో ఆయుశ్ శెట్టి సంచలనం



**న్యూఢిల్లీ,ఏప్రిల్11:** భారత బ్యాడ్మింటన్‌లో చారిత్రాత్మక విజయం నమోదైంది. చైనాలోని నింగ్బో వేదికగా జరుగుతోన్న ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత యువ షట్లర్ ఆయుశ్ శెట్టి సంచలనం సృష్టించాడు. సెమీస్‌లో ప్రపంచ నంబర్ వన్, డిఫెండింగ్ ఛాంపియన్ కున్లావుత్ వితిద్సర్న్(థాయ్‌లాండ్)ను ఓడించి ఆయుశ్ ÷నైల్‌కు దూసుకెళ్లాడు. తొలి సెట్‌ను 10-21తో కోల్పోయినప్పటికీ పట్టువదలకుండా పోరాడి గెలిచాడు. హోరాహోరీగా సాగిన పోరులో 10-21, 21-19, 21-17 తేడాతో ఆయుశ్ విజేతగా నిలిచాడు. కేవలం మూడు సెట్లు మాత్రమే ఉండే సెమీస్‌లో తొలి మ్యాచ్‌లోనే ఓడాడు ఆయుష్. అయినప్పటికీ తిరిగి పుంజుకుని అద్భుతం చేశాడు. వరుసగా రెండు సెట్లలో గెలిచ్చి ÷నైల్‌కు దూసుకెళ్లాడు. ఈ క్రమంలో ఆయుశ్ షెట్టి ఓ అరుదైన ఘనతను సాధించాడు. ఆసియా ఛాంపియన్‌షిప్ ÷నైల్‌కు చేరిన రెండో భారత షట్లర్‌గా నిలిచాడు. 1965లో దినేశ్ ఖన్నా తొలిసారి భారత్ తరఫున ÷నైల్‌కు చేరారు. ఒకవేళ ÷నైల్‌లోనూ గెలిచి స్వర్ణం సాధిస్తే ఆయుష్.. తొలి భారత షట్లర్‌గా రికార్డు సృష్టిస్తాడు.

# ప్రభాస్ లెజెండ్

## దురంధర్ దర్శకుడు ఆదిత్యధర్ కితాబు



బాలీవుడ్ సెన్సేషన్ డైరెక్టర్ ఆదిత్య ధర్ మన రెబల్ స్టార్ ప్రభాస్ కు 'లెజెండ్' అంటూ కితాబిచ్చేశారు. రెబల్ స్టార్.. ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ఇవి ప్రభాస్ ను ఫ్యాన్స్ ముద్దుగా పిలుచుకునే పేర్లు. ఈశ్వర్ తో మొదలైన ప్రభాస్ జర్నీ నేడు దేశం గర్వించే రేంజ్ కు చేరుకుంది. కానీ మన డార్లింగ్ చాలా సింపుల్ గా కూల్ గా ఉంటాడు తప్ప స్టార్‌డమ్ గురించి ఎప్పుడూ గొప్పలు చెప్పుకోరు. ఎంతటి వారైనా ప్రభాస్ తో కలిసి వర్క్ చేసారంటే ప్రేమలో పడిపోవాల్సిందే. తాజాగా ఇటీవల సందీప్ రెడ్డి వంగాతో కలిసి 'ధురంధర్ 2' సినిమాను వీక్షించారు ప్రభాస్. అయితే, సినిమా చూసి సైలెంట్‌గానే వెళ్ళిపోయాడు డార్లింగ్. కనీసం సోషల్ మీడియాలో రివ్యూ కూడా ఇవ్వలేదు. కానీ, ఆ సినిమా దర్శకుడు ఆదిత్య ధర్ స్పందించిన తీరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా చేసిన పోస్ట్‌కు రిప్లై ఇచ్చిన ఆదిత్య.. 'ది లెజెండ్ ప్రభాస్ సర్‌కి నా ప్రేమను తెలియజేయండి' అంటూ ట్వీట్ చేశారు. ఇక్కడి నుంచి సోషల్ మీడియాలో లెజెండ్ ప్రభాస్ ట్యాగ్స్ ఓ రేంజ్‌లో ట్రెండ్ అవుతున్నాయి. ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఆయనను 'ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్' అనే బిరుదు ఇచ్చారు. ఇప్పుడు మరో సంచలన దర్శకుడు ఆదిత్య ధర్ ఏకంగా 'ది లెజెండ్' అని ట్యాగ్ ఇవ్వడంతో.. రెబల్ స్టార్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేస్తున్నారు. ఆదిత్య ధర్ లాంటి దర్శకులు ప్రభాస్ పట్ల చూపిస్తున్న ఈ గౌరవం చూస్తుంటే, ఆయన కేవలం ఒక నటుడు మాత్రమే కాదు, ఇండియన్ సినిమాకు ఒక బ్రాండ్ అని కామెంట్స్ చేస్తున్నారు.

# కథనంలో కొత్తదనం

## డెకాయిట్‌గా ఫర్వాలేదనిపించిన అడవిశేష్

అడివి శేష్ డబుల్ హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదున్నారు. పైగా 'మేజర్'తో జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నాడు. దీంతో ఇప్పుడాయన నుంచి రానున్న 'డెకాయిట్'పై ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ మంచి అంచనాలు ఏర్పడ్డాయి. హరిదాస్ (అడివి శేష్) ఓ హత్య కేసులో 13 ఏళ్లుగా జైలు జీవితం అనుభవిస్తుంటాడు. ఓరోజు తనని కడప జైలు నుంచి మారుస్తుండగా పోలీసుల నుంచి తప్పించు కుంటాడు. దీనికోసం ఇషాద్ భాయ్ (అతుల్ కులకర్ణి) అతనికి సాయం చేస్తాడు. హరి అలా తప్పించుకోగానే తనని దుబాయ్ పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేయగా.. దానికోసం ఇంకా రూ.60లక్షలకు పైగా డబ్బు అవసరమవుతుంది. అయితే అతను దుబాయ్‌కి వెళ్లేలోపు తనకు అవసరమైన డబ్బు సంపాదించడంతో పాటు మరో పని కూడా చేయాలనుకుంటాడు. తనని జైలు పాలయ్యేలా చేసిన తన మాజీ ప్రేయసి సరస్వతి అలియాస్ జూలియట్ (మృణాల్ ఠాకూర్)పై పగ తీర్చుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఈక్రమంలోనే ఆమెను వెతుక్కుంటూ ఇంటికెళ్లగా ఓ ఆరేళ్ల కూతురి తల్లిగా దర్శనమిస్తుంది సరస్వతి. ఆమె భర్త భాస్కర్ (వైభవ్) తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలై ఉంటాడు. తన ప్రాణాలు కాపాడాలంటే ఆమెకు రూ.1కోటి డబ్బు అవసరం. ఆమె పరిస్థితిని చూసిన హరి.. తన ఆర్థిక అవసరాన్ని అడ్డం పెట్టుకునే దెబ్బ కొట్టాలని ఓ ప్రణాళిక రచిస్తాడు. హరిని సరస్వతి హత్య కేసులో ఎందుకు ఇరికించింది? దీనికి ఆమె భర్త భాస్కర్‌కు ఉన్న లింకేంటి? ఈ కథలో సీఐ స్వామి అలియాస్ రాంబాబు (అనురాగ్ కశ్యప్), కరుణ హాస్పిటల్స్ ఛైర్మన్ (ప్రకాశ్ రాజ్), మల్లి



(కామాక్షి భాస్కర్ల) పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటన్నదే కథ. అడివి శేష్ సినిమా అనగానే ప్రేక్షకుల్లో బలమైన భరోసా కనిపిస్తుంది. తను ఓ కథ ఎంచుకున్నాడంటే తప్పకుండా అందులో ఏదో వైవిధ్యత ఉంటుందని.. థ్రిల్‌కు ఏ లోటు ఉండదని అందరి నమ్మకం. ఇక ఈసారి 'డెకాయిట్'కి తనే స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే అందించాడనే సరికి దీనిపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత రెట్టింపయ్యాయి. కథ, కథనాల్లో మరీ అంత కొత్తదనమేమీ లేకపోయినా కొన్ని మెరుపులతో ఆ లోటు తెలియనీయలేదు. ఓ కులాంతర ప్రేమకథకు.. తనదైన శైలిలో ట్విస్ట్‌లు, టర్న్‌లు జోడించి ఓ మాస్ యాక్షన్ సినిమాని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు శేష్ . హీరో ఎప్పుడైతే జైలు నుంచి తప్పించుకుంటాడో అక్కడి నుంచి సినిమా వేగం పుంజుకుంటుంది. హీరో ఎప్పుడైతే కథానాయిక జీవితంలోకి తిరిగి ఎంట్రీ ఇస్తాడో అక్కడి నుంచి కథలో సంఘర్షణ మొదలవుతుంది. వాళ్లిద్దరూ కలిసి డబ్బు దోచుకునేందుకు సిద్ధమైనప్పటి నుంచి ఆ సంఘర్షణ రెట్టింపవుతుంది. ఓ వైపు నాయకానాయికల్ని వెతికి పట్టుకునేందుకు సీఐ స్వామి రంగంలోకి దిగడం.. వాళ్లని తప్పించుకుని, కథానాయికని పోలీసులకు పట్టించాలని హీరో చేసే ప్రయత్నాలతో ద్వితీయార్థం థ్రిల్లింగ్‌గా మొదలవుతుంది. క్లైమాక్స్‌ని భావోద్వేగభరితంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేశారు. ఈక్రమంలో హీరో చేసే త్యాగం 'ప్రేయసి రావే' లాంటి క్లాసిక్ చిత్రాన్ని గుర్తు చేస్తుంది. కాకపోతే ఆ ముగింపును ప్రేక్షకులు ఎలా స్వీకరిస్తారన్న దానిపై చిత్ర ఫలితం ఆధారపడి ఉంది. హరిదాస్ పాత్రలో మాసీ లుక్స్‌లో అడివి శేష్ కనిపించిన విధానం.. తన నటన.. మదనపల్లి యాసలో పలికిన సంభాషణలు అన్నీ ప్రేక్షకుల్ని అలరిస్తాయి. యాక్షన్‌తో పాటు భావోద్వేగభరిత సన్నివేశాల్లోనూ అదరగొట్టారు. తన
జూలియట్‌గా సరస్వతి పాత్రలో మృణాల్ ఒదిగిన తీరు ఆకట్టుకుంటుంది. అడివి శేష్ రాసుకున్న కథలో కొత్తదనం లేదు. స్క్రీన్‌ప్లేతో తనదైన శైలిలో అక్కడక్కడా మ్యాజిక్ చేసే ప్రయత్నం చేశారు. భీమ్స్ నేపథ్య సంగీతం, పాటలు ఆకట్టుకుంటాయి. ఛాయాగ్రహణం.. నిర్మాణ విలువలు బాగున్నాయి.

# కొరియన్ కనకరాజు నుంచి కమ్సాహంనిదా పాట ప్రోమో

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'కొరియన్ కనకరాజు' . ఇండో-కొరియన్ నేపథ్యంలో హారర్-కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం ఘనంగా ప్రారంభించింది. ఈ చిత్రంలోని మొదటి పాట 'కమ్సాహంనిదా' ప్రోమోను తాజాగా విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. థమన్, వరుణ్ తేజ్ మరియు దర్శకుడు మేర్లపాక గాంధీ మధ్య సాగే ఫన్నీ సంభాషణలతో కూడిన ఈ ప్రోమో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. మెలోడీ కింగ్ సిద్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, స్టార్ కమెడియన్ సత్య కీలకమైన వినోదాత్మక పాత్రలో అలరించనున్నారు. కొరియా సంస్కృతికి మరియు లోకల్ క్యారెక్టర్ అయిన కనకరాజుకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధాన్ని దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్కు వినోదంతో వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. ఇప్పటికే మేజర్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఆఖరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో పూర్తి చేసుకోబోతుంది. యూవీ క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ, ప్రమోద్ మరియు విక్రమ్ ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ ఈ డిఫరెంట్ కథాంశంతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. మనోజ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాను 2026 వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.




# మైఖేల్ జాక్సన్ బయోపిక్ ట్రైలర్ విడుదల విడుదల

ప్రపంచవ్యాప్తంగా సంగీత ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న పాప్ రారాజు మైఖేల్ జాక్సన్ బయోపిక్ 'మైఖేల్' ఫైనల్ ట్రైలర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది . ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్ పోషిస్తుండగా, ట్రైలర్‌లో ఆయన బాడీ లాంగ్వేజ్, డ్యాన్స్ మూమెంట్స్ మరియు లుక్ అచ్చం మైఖేల్ జాక్సన్‌ను తలపిస్తుండటం విశేషం. దర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా తెరకెక్కించిన ఈ ట్రైలర్‌లో 'బీట్ ఇట్', 'థ్రిల్లర్', 'బిల్లీ జీన్' వంటి ఐకానిక్ సాంగ్స్ ప్రదర్శనలతో పాటు, మైఖేల్ వ్యక్తిగత జీవితంలోని భావోద్వేగ అంశాలను, బాల్యంలో ఆయన ఎదుర్కొన్న సంఘర్షణలను మరియు వివాదాలను ఎంతో ఆకట్టుకునేలా చూపించారు. ఆస్కార్ విజేత గ్రాహమ్ కింగ్ నిర్మించిన ఈ చిత్రంలో కోల్‌మన్ డొమింగో, నియా లాంగ్, మైల్స్ టెల్లర్ వంటి హాలీవుడ్ ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు. కేవలం ఒక సంగీత ప్రయాణంలా కాకుండా, ఒక లెజెండరీ స్టార్ జీవితంలోని ఎత్తుపల్లాలను ఆవిష్కరించే ఈ చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అన్ని హంగులతో రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

-------



# దసరాకు రిలీజ్ చేసేలా ..ఫౌజీ షూటింగ్ స్పీడ్

ఈ ఏడాది ఆరంభంలో రాజాసాబ్‌తో ఫ్లాప్ ఇచ్చిన రెబల్ స్టార్ ప్రభాస్.. ఇదే ఏడాదిలో సాలిడ్ హిట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాడు. ప్రభాస్ నుంచి 'ఫౌజీ' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సీతారామం తర్వాత దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమా సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతోంది. ఇప్పటికే మేజర్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అఫీషియల్‌గా ప్రకటించనప్పటికీ.. వచ్చే దసరాకు ఫౌజీని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. కానీ ఈ ఏడాది డిసెంబరు పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది. అయితే చిత్ర యూనిట్ మాత్రం ఈ సినిమాను ముందుగా అనుకున్న సమయానికే ప్రేక్షకులకు అందించాలని పట్టుదలతో ఉంది. ఇందుకోసం నిర్మాణ పనులను ముమ్మరం చేస్తూ ఏకకాలంలో షూటింగ్‌ను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. షెడ్యూల్ ప్రకారం సినిమాను పూర్తి చేయడం కోసం మేకర్స్ 'సెకండ్ యూనిట్'ను కూడా రంగంలోకి దించినట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఒక వైపు ప్రధాన తారాగణంపై దర్శకుడు హను రాఘవపూడి అత్యంత కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తుండగా, మరోవైపు ఈ సెకండ్ యూనిట్ సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్‌ను షూట్ చేస్తోందట. ఇలా రెండు యూనిట్‌లతో పని చేయడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, క్వాలిటీ విషయంలో కూడా ఎక్కడా రాజీ పడకుండా అవుట్‌పుట్ వస్తుందని టీమ్ భావిస్తోంది.




# దళపతి విజయ్ చివరి సినిమాకు షాక్..

# 'జన నాయగన్' సీన్స్ లీక్!

దళపతి విజయ్ పూర్తిస్థాయి రాజకీయ ప్రవేశానికి ముందు నటిస్తున్న చివరి చిత్రం 'జన నాయగన్'కు భారీ షాక్ తగిలింది. ఈ సినిమాకు సంబంధించిన 5 నిమిషాల నిడివి గల ఒక వీడియో క్లిప్ సోషల్ మీడియాలో లీక్ అయింది. టైటిల్ క్రెడిట్స్, విజయ్ ఇంట్రడక్షన్ సీన్‌తో కూడిన ఈ వీడియో వేగంగా వ్యాపిస్తుండటంతో చిత్రబృందం, అభిమానులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.
ఈ వీడియో లీక్ కావడం వెనుక కుట్ర కోణం ఉందని విజయ్ అభిమానులు ఆరోపిస్తున్నారు. దీన్ని ఎవరూ షేర్ చేయవద్దని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఎడిట్ టేబుల్ నుంచే ఈ వీడియో బయటకు వచ్చి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ వెంటనే రంగంలోకి దిగి, ఎక్స్ (ట్విట్టర్) వంటి ప్లాట్‌ఫామ్‌ల నుంచి లీకైన వీడియోలను తొలగించే చర్యలు ప్రారంభించింది.వాస్తవానికి ఈ చిత్రం జనవరి 9నే విడుదల కావాల్సి ఉండగా, కొన్ని సన్నివేశాలు ప్రజా మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ) అభ్యంతరం తెలపడంతో వాయిదా పడింది. నెల రోజుల న్యాయపోరాటం తర్వాత, మేకర్స్ సినిమాను రివైజింగ్ కమిటీకి పంపారు. విజయ్ 'తమిళగ వెట్రి కళగం' (ఎంఖ) పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేస్తుండటంతో, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ముగిశాకే ఈ చిత్రానికి సెన్సార్ క్లియరెన్స్ రావొచ్చని ప్రచారం జరుగుతోంది. రూ. 500 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమాలో విజయ్ సరసన పూజా హెగ్డే, బాబీ డియోల్, మమితా బైజు, ప్రకాశ్ రాజ్, గౌతమ్ మీనన్, ప్రియమణి కీలక పాత్రలు పోషిస్తున్నారు.





Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com